ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఏలూరు
జిల్లా వార్తలు
5
మంగళవారం 11 నవంబరు 2025

నా తల్లి, తమ్ముడు దెయ్యాలు..
వారి పీడ వదిలించేందుకే హతమార్చా
భీమవరంలో దారుణ హత్యలు
- మెయిన్‌లో



వినతులు స్వీకరిస్తున్న అధికారులు

పీజీఆర్‌ఎస్ దరఖాస్తులు రీ ఓపెన్ కాకూడదు : డీఆర్వో

ఏలూరు రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి):పీజీఆర్‌ఎస్‌లో అందిన ప్రతీ అర్జీకి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని, దరఖాస్తులు రీఓపెన్ కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం సోమవారం జరిగిన జిల్లాస్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఆర్వోతో పాటు డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డీఆర్డీఏ పీడీ విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, సర్వేశాఖ ఏడీ అన్సారీ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఎస్పీ కార్యాలయంలో..

ఏలూరు క్రైం : ప్రతి సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 49 మంది ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఫిర్యాదులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు. సైబర్ నేరాలకు గురైన వారు 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జీరో సబ్జెక్టు టీచర్ పాఠశాలలకు క్లస్టర్ ఉపాధ్యాయుల నియామకం

ఏలూరు అర్బన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జీరో సబ్జెక్టు టీచర్ల సమస్యను పరిష్కరించేందుకు ఏలూరు నగరపాలక సంస్థ యాజమాన్య పాఠశాలల్లో సర్‌ప్లస్ (మిగులు)గా గుర్తించిన క్లస్టర్ టీచర్లను డిప్యూటేషన్లపై నియమించనున్నారు. ఆ మేరకు మంగళవారం తాత్కాలిక నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నారు. జిల్లాలో ఏలూరు రూరల్, పెదపాడు మండలాల్లో మొత్తం 10 హైస్కూళ్లలో జీరో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. ఈ ఏడాది జూన్‌లో జరిగిన సాధారణ బదిలీల కౌన్సెలింగ్ నుంచి ఈ సమస్య కొనసాగుతూనే ఉంది. కీలకమైన పదోతరగతి సబ్జెక్టులు బోధించడానికి ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. మరోవైపు ఏలూరు కార్పొరేషన్‌లో ఇప్పటికే సర్‌ప్లస్‌గా వున్న ఎస్జీటీలకు తోడుగా ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ-2025 నియామకాల్లో ఉద్యోగాలు పొంది జాయినింగ్ సర్‌ప్లస్‌గా వున్న టీచర్లతో కలిపి మొత్తం 116 మంది ఎస్జీటీలు, మరో 19 (మిగతా 8వ పేజీలో)



వైభవంగా కార్తీక పూజలు

కామవరపుకోట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం మూడో సోమవారం జిల్లాలోని ప్రముఖ శివాలయాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది. స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకాలు, బిల్వార్చనలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. కామవరపుకోట మండలం గుంటుపల్లి పంచాయతీ జీలకర్రగూడెం కొండపై గల బౌద్ధారామాలను అధికసంఖ్యలో భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. అక్కడ గల చైత్యాలు, విహారాలు, పాలరాతి కట్టడాలు, బౌద్ధ కట్టడాలను తిలకించారు. తడికలపూడి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జీలకర్రగూడెం బస్టాప్ నుంచి గట్టు వరకు రోడ్డుకు ఇరువైపులా అనేక తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. ఈ మేరకు సందడి నెలకొంది.



ప్రత్యేక అలంకారంలో ఏలూరులోని శ్రీవేణుగోపాల స్వామి

వచ్చారు..చూశారు..!

- అరగంటలో ముగిసిన కేంద్ర బృందం పర్యటన
- నారాయణపురం పరిశీలనతోనే సరి
- మొంథా నష్టాలను నివేదించిన కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు,నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నష్టాలపై అంచనాకు వచ్చిన కేంద్రబృందం పరిశీలన కార్యక్రమం అరగంటలోనే ముగించేశారు. ఉంగుటూరు మండలంలో నారాయణపురం, ఉంగుటూరు గ్రామాల్లో పర్యటించాల్సినప్పటికి నారాణయపురంతోనే సరి పెట్టేశారు. ఇక్కడ పొలాల్లోకి దిగి రైతుల నుంచి వివరాలను కేంద్ర వ్యవసాయశాఖ, రైతు సంక్షేమశాఖ డైరెక్టర్ కె.పొన్నుస్వామి ఆధ్వర్యంలో సభ్యులు వాటర్ కమిషనర్ డైరెక్టర్ వాసు బాల్రి, కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీసింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్ మీనాలు సేకరించారు. సాయంత్రం 4.20 గంటలకు జిల్లాకు బృందం రాగా 4.50కు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురానికి పయనం అయ్యింది. నారాయణపురంలో గొట్టుముక్కల సత్యనారాయణరాజు పొలంలో దెబ్బతిన్న వరిపంటను పరిశీలించింది.తొలుత జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్రబృందం పరిశీలించింది. వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు.

జిల్లాలో రూ.72 కోట్ల నష్టం : కలెక్టర్

జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు, గృహాలు, విద్యుత్ , రోడ్లు ఇతర నష్టాలను కేంద్ర బృందానికి కలెక్టర్ వెట్రిసెల్వి వివరించారు. జిల్లాలో 72 కోట్ల రూపాయల మేర పంటలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ కేంద్ర బృందానికి నివేదించారు.



రంగు మారిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు, కలెక్టర్ వెట్రిసెల్వి

5,703 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని, అధిక శాతం వరి పంట దెబ్బతిందన్నారు. 17.60 హెక్టార్లలో ఉద్యానపంటలు, బొప్పాయి, అరటిపంటలు దెబ్బతిన్నాయన్నారు. 19 ఇళ్లు దెబ్బతిన్నాయని, ఒక గేదె, నాలుగు గొర్రెలు మరణించాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో 3,422 మందికి పునరావాసం కల్పించామని కలెక్టర్ బృందానికి వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంజే అభిషేక్ గౌడ, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా, జడ్పీ సీఈవో శ్రీహరి, ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, ఉద్యానవనశాఖాధికారి షాజా నాయక్, తహసీల్దార్ పూర్ణారావు, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మీ, సర్పంచ్ అలకనంద తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



ఏలూరు పాతబస్టాండ్ వద్ద పోలీస్ డాగ్‌తో పోలీసుల తనిఖీలు

అంతటా హైఅలర్ట్..

- ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో ముందస్తు భద్రతా తనిఖీలు
- జన సామర్థ్యం ఉన్నప్రాంతాలపై దృష్టి

యువతకు ఉపాధి దిశగా అడుగులు

- మర్సపూడిలో రమణ్‌సింగ్ ఫుడ్ పార్క్
- సీహెచ్. పోతేపల్లిలో పామాయిల్ డౌన్‌స్ట్రీమ్ ప్రాజెక్టు.. పట్టాయగూడెంలో ఎంఎస్ఎంఈ పార్కు
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం

■ లోపలి పేజీలో..

దివ్యాంగులకు బాసటగా..

మూడు చక్రాల వాహనాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం



ఉమ్మడి పశ్చిమలో 39,356 మంది శారీరక దివ్యాంగులు

ఏలూరు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తోంది.సూపర్‌సిక్స్ పథకం అమలులో కీలకంగా వ్యవహరిస్తోంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు శుభవార్త అందించింది. ఉచితంగా మూడు చక్రాల మోటార్ వాహనాలను అందించాలని నిర్ణయించింది. 70 శాతం కన్నా ఎక్కువ శారీరక వైకల్యం కలిగి ఉండాలి. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పథకానికి అర్హులు. అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. గతంలో దరఖాస్తు చేసుకుని ఆమోదం పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. నియోజకవర్గానికి పది చొప్పున వాహనాలు ఇవ్వనుంది. వీటిలో 50 శాతం మహిళలకు కేటాయిస్తారు. యూనిట్ విలువ రూ.1.30 లక్షలు కాగా, అర్హులైన వారు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ రామ్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 54 వేల 052 మంది దివ్యాంగులు ఉండగా, వీరిలో 39 వేల 356 శారీరక దివ్యాంగులు ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అయినవారికే..

వాహనాలకు సంబంధించి (మిగతా 8వ పేజీలో)

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి..



జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులకు (శారీరక వైకల్యం) గల వారు ఈ అవ కాశాన్ని సద్వినియోగించుకో వాలి. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపీడీఏఎస్‌సీఏసీ.ఏపీ. జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని, ఆన్‌లైన్ దరఖాస్తును అన్ని ధ్రువ పత్రాల నక ళ్లతో కార్యాలయానికి ఈనెల 25వ తేదీలోగా పంపాలి. దర ఖాస్తుతో పాటు సదరం సర్టిఫికె ట్, జిల్లా మెడికల్ బోర్డు ద్వారా జారీ చేయబడ్డ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, పదో తరగతి ఆపై విద్యార్హతలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లు, పాస్ పోర్టు సైజు ఫొటో అందజేయాలి.
- బి.రామ్‌కుమార్, ఏడీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ

నేటి నుంచి ధాన్యం సేకరణ ప్రారంభం

ఏలూరుసిటీ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2025-26 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ధాన్యం సేకరణ ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి.శివరామమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపూడిలోని రైతు సేవా కేంద్రం-1ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు. ధాన్యం కొనుగోలు , గోనెసంచులు సరఫరా విషయమై రైతులకు సమాచార నిమిత్తం టోల్‌ఫ్రీ నెంబరు 1800 425 6453 , ఫోన్ నెంబరు 77020 03584 ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకం క్వింటాల్‌కు రూ. 2389, కామన్ రకం క్వింటాల్‌కు రూ. 2369/ చొప్పున నిర్ణయించారు. 234 రైతు సేవాకేంద్రాల్లో, 102 ధాన్యం సహాయక ఏజెన్సీల ద్వారా 4.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించడానికి ఏర్పాట్లు చేసినట్టు సివిల్ సప్లయిస్ డీఎం తెలిపారు.

మద్ది ఆంజనేయస్వామికి తమలపాకుల పూజ



జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 10 : కార్తీకమాసం పురస్కరించుకుని గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామి వారికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, ప్రదక్షిణలతో మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమవారం ఉదయం స్వామి వారికి లక్ష తమలపాకులతో పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానంకు వివిధ సేవల రూపంలో సోమ వారం ఒక్క రోజే రూ.1,82,050 ఆదాయం రాగా, దేవస్థాన నిత్యన్నదాన సత్రంలో 2900 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ ఈవో చందన తెలిపారు.

మద్దిలో ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏఎస్పీ

గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామిని కార్తీక మాసం మూడవ మంగళవారం నాడు భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున సోమవారం రాత్రి జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుష్మిత రామనాథన్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా పటిష్ట బందోబస్తు ఉండాలని ఆదేశించారు. ఈమె వెంట జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, సిబ్బంది ఉన్నారు.

వైభవంగా వాయులింగేశ్వర స్వామి కల్యాణం

భీమవరం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సోమవారం సందర్భంగా ఆనంద ఫంక్షన్ హాల్లో జ్ఞాన ప్రసునాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్ల కల్యాణం, కార్తీక దీపోత్సవాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాళహస్తినుంచి వచ్చిన ప్రత్యేక రథం సోమేశ్వరస్వామి ఆలయం నుంచి శోభాయాత్రగా ఆనందా ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నది. అక్కడ ప్రత్యేకంగా అలంకారం చేసిన వేదికపై స్వామివారు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచారు. ఉత్సవమూర్తుల వెంట వచ్చిన అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణ పక్రియ ప్రారంభించారు. స్వామివార్లకు అమ్మవారికి పట్టు వస్త్రాలను అందించి సాంప్రదాయ బద్ధంగా వేద మంత్రాలతో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ పూజ కార్యక్రమాలలో పాల్గొని దీపోత్సవాన్ని ప్రారంభించారు. కార్తీక దీపాల వెలుగులో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలిగిపోయింది. కార్యక్రమంలో ఉద్దరాజు కాశీవిశ్వనాథరాజు, కంతేటి వెంకటరాజు, మహిళ భక్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.


పుస్తకావిష్కరణ చేస్తున్న రాజ్యాంగ ప్రచార వేదిక సభ్యులు

రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం

ప్రచార వేదిక సభ్యుల పిలుపు

తణుకు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పీఠిక పఠనం-ప్రతిజ్ఞ పేరుతో పశ్చిమగోదావరి జిల్లాలో రాజ్యాంగ విలువలుకు విస్తృత ప్రచారం ఒక ఉద్యమంగా సాగించాలని రాజ్యాంగ ప్రచార వేదిక పిలుపినిచ్చింది. సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రచార వేదిక కన్వీనర్ డీవీవీఎస్ వర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలు, పౌరసమాజ సంస్థలు సకల పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించాలని తలపెట్టిన కార్యక్రమానికి అన్ని సంస్థలు తమ సహకారం అందించాలని కోరారు. జిల్లా వేదిక సభ్యులు ఉద్దరాజు రామం ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన సీతారాం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, జిల్లా సీఐటీయూ కార్యదర్శి పీవీ ప్రతాప్‌లు తమ సంఘాలు మద్దతు ప్రకటించాయి. సదస్సులో డాక్టర్ రమేష్ చంద్రబాబు, కొవ్వలి అంజేయ శర్మ, పేరూరి మురళీ కుమార్, విశ్రాంత ప్రిన్సిపాల్స్ సంకు మనోరమ, అడ్డాల సత్యనారాయణలు మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగం సంక్షిప్త పరిచయం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

రాజ్యాంగ ప్రచార వేదిక జిల్లా కమిటీలో డీవీవీఎస్ వర్మ కన్వీనర్, డా.రమేష్ చంద్రబాబు, ఎస్.మనోరమ, పి.మురళీకుమార్, దక్షిణామూర్తి, జీవీ సుధాకర్, మంతెన సీతారాం, జోసెఫ్, మల్లుల శ్రీనివాస్, పి.గోవింద్. షర్మిల, అజయకుమార్, రాయవరపు రాజు సభ్యులుగా ఉన్నారు.

మహాదేవ శంభో

శివాలయాలకు పోటెత్తిన భక్తులు


అలంకరణలో భీమవరంలోని సోమేశ్వర స్వామి

పాలకొల్లు అర్బన్/భీమవరం టౌన్/ఆచంట/ ద్వారకాతిరుమల, పోలవరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో 8000 మంది భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సుమారుగా 35 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్టు ఆలయ వర్గాల సమాచారం. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయిక్, శ్రీధర శ్రీవల్లభ వెంకట విశ్వనాధ స్వామీజీ (న్యూఢిల్లీ) స్వామివారిని దర్శించు కున్నారు. భీమవరంలోని గునుపూడి సోమేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 11 గంటలు దాటిన తరువాత పంచారామ బస్సులు రావటంతో భక్తుల తాకిడి పెరిగింది మధ్యాహ్నాం రెండు గంట లవరకు రద్దీకొనసాగింది. దాదాపు 20 వేల మంది భక్తులు దర్శించుకుని ఉంటారని అంచనా వేశారు. ఆచంటలోని ఆచంటేశ్వర స్వామి ఆయలంఓ కర్పూర జ్యోతిలో ఆవునెయ్యి వేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటంతో క్యూలైన్ ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. ద్వారకాతిరుమలలో క్షేత్రపాలకుడిగా విరాజిల్లుతోన్న భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయాన్ని. పుష్ప మాలికలు, మామిడితోరణాలతో అలంకరించారు. మహిళా భక్తులు ఉసిరి చెట్ల వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. పట్టిసీమలో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి క్షేత్రానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. ఎస్‌ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి భస్మార్చన, బిల్వార్చన, పంచామృ తాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.


పాలకొల్లులో ప్రత్యేక అలంకరణలో క్షీరా రామలింగేశ్వర స్వామి




ద్వారకాతిరుమలలో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు.. భీమవరం సోమేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు.. పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్వామిజీ, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్

హుషారుగా బోటు షికారు

పార్కుల్లో ప్రజల ఆహ్లాదానికి చర్యలు

మరికొన్ని చోట్ల బోటు షికారుకు ప్రతిపాదనలు



భీమవరం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : భీమవరం పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు పట్టణంలోని పలు చోట్ల బోట్ షికారును అధికారులు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. సాయంత్రం వేళ చెరువుల్లో బోటు షికారు ఉల్లాసాన్ని అందించబోతోంది. ఇందులో భాగంగా బీవీరాజు పార్కులో ఇప్పటికే బోటు షికారు అందుబాటులోకి రావటంతో ప్రజలు బోటు షికారు చేస్తున్నారు. త్వరలో ఎడ్వర్డ్ ట్యాంకు లోను, సోమగుండంలోను బోటు షికారుకు ప్రతిపాదనలు ఉన్నాయి.

బివిరాజు పార్కులో ఏర్పాటు

ఇప్పటికే బీవీరాజు వీరమ్మ మునిసిపల్ పార్కులో బోటు షికారును ఇటీవల కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. బీవీరాజు విద్యాసంస్థలకు ఈ పార్కు నిర్వహణను మునిసిపాలిటీ అప్పగించింది. గునుపూడిలోని సోమగుండం చెరువులో కూడా స్పీడ్ బోటు ఏర్పాటుపై పరిశీలన చెయ్యాలని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు సూచించారు. అధికారులు ప్రతిపాదిస్తే త్వరలో పట్టణ ప్రజలకు స్పీడ్ బోటు అందుబాటులోకి వస్తుంది.


బీవీరాజు పార్కులో బోటు షికారు

- పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా రోటరీ క్లబ్ ఎడ్వర్డు ట్యాంకును అభివృద్ధి చెయ్యటంతోపాటు బోటు షికారుకు శ్రీకారం చుట్టింది. బ్యూటిఫికేషన్ ఆఫ్ భీమవరంలో భాగంగా గత జిల్లా కలెక్టర్ ప్రశాంతి సూచనల మేరకు రోటరీ క్లబ్ ఈ బాధ్యతను చేపట్టింది. ప్రస్తుత కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచనల మేరకు బోటు షికారుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే చెరువులో వాకింగ్ ట్రాక్ పూర్తి అయింది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ పూర్తి చేశారు. దాదాపు రూ.60 లక్షలు వ్యయం చెయ్యనున్నారు. ఇందులో రూ.35 లక్షల వరకు ఎన్ఆర్ఐ జూపూడి సంజయ్ ఈ విరాళం అందించారు.



త్వరలో ప్రారంభిస్తాం

దాతల సహకారంతో రోటరీ క్లబ్ ఎడ్వర్డు ట్యాంకును సుందరంగా తీర్చిదిద్దాం. మరో రూ.10 లక్షల అభివృద్ధి పనులు ఉన్నాయి. రెండు బోట్‌లు సిద్ధంగా ఉన్నాయి. బోటు ఎక్కేందు వీలుగా ట్రాక్ ఏర్పాటు చేశాం.

జి.కిశోర్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు



చినవెంకన్న సేవలో

బాలనటుడు బుల్లిరాజు

ద్వారకాతిరుమల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బుల్లిరాజు పాత్రలో మంచి గుర్తింపు పొందిన బాలనటుడు రేవంత్ చినవెంకన్న ఆలయంలో సందడి చేశారు. సంక్రాంతికి వస్తున్నాం చిత్రం ద్వారా బుల్లిరాజుకు వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన బుల్లిరాజు ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం పండితుల నుంచి వేదాశీర్వచనం, ప్రసాదాలను పొందారు. బుల్లిరాజును గుర్తించిన భక్తులు ఆతనితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

పిక్‌నిక్ స్పాట్‌లు వెలవెల

తుఫాన్, వర్షాల కారణంగా బురదమయంగా మారిన ప్రాంతాలు

తణుకు రూరల్, నవంబరు 10 (ఆం ధ్రజ్యోతి):కార్తీక మాసంలో వన సమా రా ధనకు అవసరమైన తోటలు గత నెల చివరి రోజుల్లో సంభవించిన తుఫా న్, వర్షాల కారణంగా తణుకు ప్రాంత ంలోని పలు పిక్‌నిక్ ప్రదేశాలు వెలవెల బోతున్నాయి. గతంలో కార్తీక మాసం సందర్భంలో కార్తీక వన సమారాధనలతో చిన్నారులు, యువత, మహిళల ఆట పాటలతో కిటకిటలడుతూ ఎంతో ఉత్సా ాహభరిత వాతావరణంలో మెలిగిన ప్రదే శాలు నేడు తుఫాన్ కారణంగా కురిసిన వర్షపు నీటి కారణంగా కార్తీక వన స మా రాధనలు నిర్వహించే వారి ఉత్సాహంపై నీరు చల్లినట్లైంది. గతంలో తణుకు మండలం లోని వేల్పూరు, మండపాక, దువ్వ, తదితర గ్రామాల్లోని కొబ్బరి, కోకో తోటలతో పాటు పట్టణ శివారులోని ఉండ్రాజవరం రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయం, ఇదే రోడ్డులో వున్న లే అవుట్ స్థలాలు, కొండాలమ్మ పుంత రోడ్డు లో ప్రతి ఏటా కార్తీక వన సమారాధనలు నిర్వహించే వారు. కార్తీక మాసంలో వచ్చే ఆది వారాలు, మంగళవారాలతో పాటు రెండవ శనివారాలు తోటలు, దేవాలయాల వద్ద మహిళలు, చిన్నారులు, విద్యార్థులతో కిటకి టలాడుతూ వుండేవి. ఈ సంవ త్సరం కార్తీక మాసం ప్రారంభంలో కురిసి న భారీ వర్షాల కారణంగా పిక్‌నిక్ స్పాట్‌లు వుండే స్థలాల్లో నీరు నిలిచి పోవడం, బురదగా మార డంతో ఇప్పుడు కేవలం దేవాలయాల వద్దే కార్తీక వన సమా రాధన కార్యక్రమాలు నిర్వహిం చుకుంటున్నారు.


కార్తీక వన సమారాధన నిర్వహించే తణుకు ఉండ్రాజవరం రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద గడ్డితో నిండిన వైనం..


ఆక్రమణలతో కుంచించుకుపోయిన అందేవారి బోదె

డ్రెయిన్ల ఆక్రమణ

పారుదల లేని నీరు.. ప్రవాహానికి అడ్డుపడుతున్న చెత్త

ఆకివీడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పరిధిలోని ప్రధాన డ్రెయిన్లు అభివృద్ధి చేయకపోవడంతో ప్రజానీకం రోగాలు బారిన పడుతున్నారు. అపారిశుధ్యం కారణ ంగా కుటుంబాలు విష జ్వరాలు, ఫీవర్లతో అల్లాడుతున్నారు. పట్టణం నడిబొడ్డున అందేవారిబోదె సుమారు 1500మీటర్లు, గంగానమ్మకోడ్ బోదె సుమారు 1200 మీటర్లు, మూలలంక బోదె సుమారు 2400 మీటర్లు పొడవు ఉన్నాయి. ఈ బోదెలు గతంలో పంట బోదెలను తలపించడమే కాకుండా రెండు పడవులు ప్రయాణించే విధంగా ఉండేవి. ఇప్పుడు అవి ఆక్రమణలకు గురై పూడుకుపోయాయి. కొన్నిచోట్ల మనిషి నడిచి వెళ్ళడానికి కూడా లేకుండా ఉన్నాయి. కొన్నిచోట్ల ఆక్రమణదారులు నిర్మాణాలు చేపట్టి అద్దెలకు కూడా ఇచ్చుకున్నారు. ఇవన్నీ ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రక్షాళ న చేయడంలేదు. నగర పంచాయతీ ఏర్పడిన తరువాత ఆక్రమణలు తొలగించాల్సి ఉండగా ఇంకా పెరుగుతున్నాయంటూ ప్రజలు వాపోతున్నారు. ఈ డ్రెయిన్లకు సం బంధించి సుమారు మైనరు 360, మీడియం 10 డ్రెయిన్లు కూడా ఈ మూడు డ్రెయిన్‌లలో కలుస్తాయి. ఇదిలావుండగా డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామ కృష్ణరాజు మూలలంక బోదెకు సంబంధించిన ఆక్రమణలు అక్కడక్కడ తొలగించారు. డ్రెయిన్‌ను జేసీబీతో వెడల్పు చేశారు. అయితే మరలా ఆ డ్రెయిన్ పూడుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఆక్రమణలు తొలగించిన ప్రదేశంలో వాహనాలు పెట్టడం, చెత్తలు వేయడం జరుగుతున్నా పాలకులు,అధికారులు గాని పట్టించుకోవడంలేదు. కొన్ని డ్రెయిన్లలో చెత్త పేరుకుపోయింది. డ్రెయిన్ల ఆక్రమణలు తొలగించి పూర్తిస్థా యిలో అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


ప్లాస్టిక్ కవర్లు, చెత్తతో నిండిన మూలలంక డ్రెయిన్

నేడు ఏలూరులో

యువజనోత్సవ పోటీలు

ఏలూరు అర్బన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతిని (జనవరి 12) పురస్కరించుకుని నిర్వహించే జాతీయ యువజనోత్సవం సన్నాహల్లో భాగంగా ఈ నెల 11న ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆడిటోరియంలో ఏలూరు జిల్లాస్థాయి యువజనోత్సవాలే జరుపుతున్నట్టు సెట్‌వెల్ సీఈవో కె.ఎస్.ప్రభాకరరావు తెలిపారు. భరతనాట్యం, కూచిపూడి, ఫోక్‌డ్యాన్స్(సోలో), వెస్టర్న్ డ్యాన్స్(గ్రూప్), ఏదైనా సంగీత వాయిద్యం(వ్యక్తిగతం)అంశాల్లో జిల్లాస్థాయి పోటీలు, ఇన్నోవేషన్ ట్రాక్ ప్రధానాంశంగా సైన్స్ ఎగ్జిబిషన్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. జాతీయ స్థాయి వరకు నిర్వహించే పోటీలు కల్చరల్ ట్రాక్‌లో జానపదనృత్యం(గ్రూప్), జానపద గీతం(గ్రూప్), కవిత్వం, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, ఉపన్యాసం అంశాల్లో జరుగుతాయన్నారు. జిల్లాకు చెందిన 15 నుంచి 29 సంవత్సరాల వయస్సుగల యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవ చ్చునన్నారు. కల్చరల్ పోటీల్లో ప్రథమ, ఇన్నోవేషన్ ట్రాక్ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలను రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఏలూరుజిల్లా నుంచి ప్రాతి నిధ్యం వహించడానికి పంపిస్తామన్నారు.

సెలవుల్లో తరగతులు

నాలుగు ప్రైవేట్ పాఠశాలలకు షోకాజ్ నోటీసులు

ఏలూరు అర్బన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సెలవుదినాలు, ఇతర పనిదినాల్లో రాత్రి ఏడు గంటల వరకు తరగతులు నిర్వహిస్తుండటంపై నగరంలోని నాలుగు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా విద్యాశాఖ షోకాజ్ నోటీసులు జారీచేసింది. విపత్తు సెలవుల భర్తీలో భాగంగా ఈ నెలలో రెండో శనివారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు పని దినంగా విద్యాశాఖ ప్రకటించిన విషయం విదితమే. కాగా ఆదివారం సైతం ఈ నాలుగు ప్రైవేటు పాఠశాలలను తెరిచి తరగతులు నిర్వహిస్తుండటంపై విద్యార్థి సంఘాలు డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేశాయి. ఆ వెంటనే క్షేత్రస్థాయిలో నిర్ధారించుకుని షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం సంబంధిత పాఠశాలల ప్రతినిధులు డీఈవో కార్యాలయానికి విచ్చేసి నోటీసులకు సంజాయిషీ ఇచ్చారు. విద్యార్థుల తల్లితండ్రుల అభీష్టంమేరకే తరగతులు నిర్వహిస్తున్నామని ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు వివరణివ్వగా, ఆ మేరకు పేరెంట్స్ నుంచి తీసుకున్న అంగీకార పత్రాలను చూపించమని విద్యాశాఖ అధికారులు అడగ్గా, వాటిని చూపించలేకపోయారు. దీంతో తొలి తప్పుగా పరిగణించి వదిలేయాలని పాఠశాలల ప్రతినిధులు అభ్యర్థించారు. దీనిపై విద్యాశాఖ నుంచి ఎటువంటి స్పందన రాలేదు.

డెమో రైళ్లు పొడిగించాలని కేంద్ర మంత్రి ప్రతిపాదన

నిడదవోలు కాదు రాజమండ్రి వరకు.. రైల్వే అధికారుల సానుకూల స్పందన



నరసాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా నుంచి రాజమండ్రి వెళ్లే ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుతం రాజమండ్రికి రాత్రి పూట మాత్రమే ఒక రైలు నడుస్తోంది. నరసాపురం, భీమవరం నుంచి నడుస్తున్న డెమో అన్ని నిడదవోలు వరకే వెళుతున్నాయి. వీటిని రాజమండ్రి వరకు పొడిగించాలని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ప్రతిపాదించారు. ఇటీవల దక్షిణ మధ్య రైల్వే అధికా రులకు ఈ రైలు పొడిగింపు ఆవశ్యకతను వివరి ంచారు. జిల్లా నుంచి నిత్యం వేల మంది రాజమ ండ్రి వెళుతుంటారు. ప్రస్తుతం సరైన రైళ్ల సదుపాయం లేకపోవడం వల్ల వీరంతా బస్సుల్ని ఆశ్రయించాల్సి వస్తున్నది. ఎక్కువ చార్జీతో పాటు సమయం కూడా వృథా అవుతున్నది. వీటిని పరిగణలోకి తీసుకుని ప్రస్తు తం జిల్లా నుంచి నడుస్తున్న డెమోలను రాజమండ్రి వరకు నడపాలని మంత్రి కోరారు. దీనికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ప్రతి రోజు నరసాపురం నుంచి మూడు, భీమవరం నుంచి నాలుగు రైళ్ల రాజమండ్రి వెళుతున్నాయి. వీటిలో రాత్రి పూట నరసాపురం నుంచి 8గంటలకు బయలు దేరే రైలు మినహా మిగినవి నిడదవోలు వరకే వెళుతున్నాయి. వీటిలో కనీసం నాలుగు రైళ్లన్నా పొడిగిస్తే రాజమండ్రి ప్రయాణం సులభతరం అవుతుంది. దీని వల్ల రాజమండ్రి జంక్షన్ నుంచి విశాఖ వెళ్లేందుకు కూడా వీలుంటుంది. ప్రస్తుతం నరసాపురం నుంచి బస్సులో వెళ్లాలంటే సిద్ధాంతం, రావులపాలెం మీదుగా వెళ్లాల్సి వస్తుంది. ఇటు భీమవరం నుంచి అయితే వీరవాసరం, మార్టేరు, సిద్ధాంతంగా మీదుగా వెళ్లాల్సి ఉంది. రెగ్యు లర్‌గా బస్సులు కూడా లేకపోవడంతో మారుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అదే డెమో రైళ్లను పొడిగిస్తే రెండున్న గంటల్లో వెళ్లిపోవచ్చు. ఛార్జీ కూడా తక్కువ.

కవితాక్షరం అందెశ్రీ

సుప్రసిద్ధ ప్రజాకవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ భౌతికంగా ఇకలేరన్న వార్త సాహితి లోకాన్ని కలచివేసింది. ఆయన కవిత్వంలో ఎక్కడా కృత్రిమత్వం కనిపించేదికాదు. అదో క చెట్టున మగ్గిన పండు. ఆయన పెద్దగా చదువుకోలేదు కాని కవిత్వం ఆయనను చదువుకుంది. అందెశ్రీ అక్షరాలలో ఒక నిజాయితీ కనిపించేది. పోరాటపటిమ ఉండేది. తలెత్తి నిలబడే తత్వం ఆయనది. ఈమధ్య తను రాసిన పుస్తకావిష్కరణకు తణుకు వస్తానన్నారు. తగిన స్థాయిలో సగౌరవంగా త్వరలో ఆహ్వానించగల మని, వారికి విన్నవించాను. తణుకు పట్టణం ఆయన పాదాలను ముద్దాడకుండానే అందె ఇవ్వడలు వినకుండగనే అందెశ్రీ కన్నుమూయటం బాధాకరం. ఆ కవితాక్షరానికి నివాళులు.

- రసరాజు

జాతీయ స్విమ్మింగ్‌లో పశ్చిమ పోలీసులకు పతకాలు



పతకాలు సాధించిన పోలీసులను అభినందిస్తున్న ఎస్పీ

భీమవరం క్రైం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు శాఖకు చెందిన సిబ్బంది జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పతకాలతో మెరిసి జిల్లాకు, పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచారని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. మాస్టర్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుంటూరులో అక్టోబర్ 11, 12 తేదీల్లో జరిగిన ఏడవ నేషనల్స్ మాస్టర్స్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్‌లో తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ టి.సత్యనారాయణ 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో వెండి పతకం సాధించారు. కానిస్టేబుల్ అనిల్ కుమార్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 50 మీటర్ల ఫ్రీ స్టయిల్, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగాల్లో మూడు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. వారిద్దరిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.

అంతర్‌జిల్లా బాస్కెట్ బాల్ విజేత ఉమ్మడి పశ్చిమ



విజేతగా నిలిచిన ఉమ్మడి పశ్చిమ జట్టు

ఏలూరు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జరిగిన 11వ అంతర్‌జిల్లా బాస్కెట్ బాల్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మహిళా జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 7వ తేదీ నుంచి 10 వరకు విశాఖపట్నంలోని పీటీఏస్ రావు, బీవీకే హైస్కూల్ ప్రాంగణంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మహిళా జట్టు, శ్రీకాకుళం అనంతపూర్, తూర్పుగోదావరి, జిల్లాల జట్లుపై గెలుపొంది ఫైనల్ చేరింది. ఫైనల్ విశాఖపట్నం జిల్లాతో తలపడింది. హోరాహోరీగా సాగిన ఈపోటీలో 54-52 పాయింట్లతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మహిళల జట్టు విజయకేతనం ఎగురవేసింది. జట్టు సభ్యులను జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, గవ్వ శ్రీనివాసరావు, కోశాధికారి కె.మురళీకృష్ణ అభినందించారు. కాగా బాలుర విభాగంలో నాలుగో స్థానం దక్కించుకున్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బొర్రంపాలెం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

టి.నర్సాపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.సంధ్యా, సీహెచ్.చైతన్య, బి.ప్రేమ్ కుమార్‌లు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అమ్మద్‌అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీన గోపన్నపాలెంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ఈ నెల 22వ తేదీన అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. విద్యార్థులను



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు, సిబ్బంది

వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు అభినందించారు.

స్కిల్ కాంపిటీషన్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెదపాడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్కిల్ కాంపిటీషన్స్ క్రీడా పోటీల్లో పెదపాడు హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్.ఎం. పి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 7వ తేదీన విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరులో స్కిల్ కాంపిటీషన్స్ పది విభాగాల్లో నిర్వహించగా, పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు నాలుగు ప్రాజెక్టులు తయారుచేసి పోటీలో పాల్గొన్నారన్నారు. వీటిలో కె.అక్షయ, వి.చంద్రశ్రీ, ఎన్.రుద్రసాయితేజ, ఆర్.కావ్యశ్రీలు తయారు చేసిన రెండు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లుగా తెలిపారు. అలాగే స్కూల్స్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14 ఏళ్ల లోపు విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు రాపాక శ్యాంసుందర్ ఎంపికయ్యాడు. వీరిని పాఠశాలలో సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.


రాష్ట్రస్థాయి జూడోలో జగదీశ్‌కు రజత పతకం



జగదీశ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఏలూరు రూరల్, నవంబరు 10, (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో శనివారపుపేట జిల్లా పరిషత్ విద్యార్థి ప్రతిభ కనబరిచి రజిత పతకం సాధిం చాడు. ఇటీవల కాకినాడలోని డీఎస్‌ఏ మైదానంలో అంతర్ జిల్లాల స్కూల్ గేమ్ ఫెడరేషన్ జూడో ఛాంపియన్‌షిప్ అండర్-17 పోటీలు హోరాహోరీగా సాగాయి. 47 కేజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థి బి.జగదీశ్ ప్రతిభ కనబరిచి రజిత పతకం సాధించాడు. జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపిక అయ్యాడు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్, పిడి పద్మలత, ఉపాధ్యాయులు అభినందించారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాలూరి



నరసాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): టీడీపీ కౌన్సిల ర్ పాలూరి బాబ్జీకి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కింది. ఈమేరకు ప్రభుత్వం నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. ప్రస్తుతం బాబ్జీ 31వ వార్డు కౌన్సిలర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల తరుచూ మంత్రి నారా లోకేశ్‌ను భూ సమస్యలపై కలుస్తూ వస్తున్నారు. ఆయనకు ఈ పదవి లభించడం పట్ల విప్ నాయకర్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి, టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి తదితరులు అభినందనలు తెలిపారు.

జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

ఏలూరుసిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి):ఈనెల 11వతేదీ జరగవలసిన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు, జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్టు జిల్లా పరిషత్ సీఈవో ఎం.శ్రీహరి సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉన్నందున, సదరు కార్యక్రమంలో అందరు అధికారులు పాల్గొనవలసి ఉన్నందున ఈ సమావేశాలు వాయిదా వేసినట్టు అయన వివరించారు. తదుపరి సమావేశం నిర్వహించే తేదీ తిరిగి తెలియజేయటం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఉచితంగా నీట్‌కు ప్రత్యేక శిక్షణ

పెదపాడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లుగా గురుకులాల జిల్లా సమన్వయాధికారిణి బి.ఉమకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ లోని డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం దగ్గరలోని డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని కోరారు.

క్రీడలకు లేదు వయసు



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

- ఆరుపదుల వయస్సు దాటినా తగ్గని ఉత్సాహం
- ముగిసిన క్వాలిఫై పోటీలు
- ప్రారంభమైన మెయిన్ డ్రా పోటీలు
- ప్రారంభించిన నరసాపురం ఆర్డీవో

క్రీడలకు వయస్సు అడ్డుకాదని, ఆరు పదులు దాటినా ఉత్సాహం ఉరకలు వేస్తూనే ఉంటుందని పలువురు టెన్నిస్ క్రీడాకారులు నిరూపిస్తున్నారు. 60 ఏళ్ళు దాటిన క్రీడాకారులకు వయసుతో పని లేదని క్రీడాకారుల మధ్య పోటీ అని తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను చూస్తే తెలుస్తోంది. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరుగుతున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొన్న పలువురు క్రీడాకారుల అభిప్రాయాలు పంచుకున్నారు.

పాలకొల్లు టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): క్రీడల వల్ల మానసిక వికాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని, ఏ వయస్సు వారైనా క్రీడల్లో పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. స్థానిక కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్‌లో నిర్వహిస్తున్న టెన్నిస్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని, అలాగే పేదవారికి ఆరోగ్య సేవలు, విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏఎస్‌పి కోటేశ్వరరావు విశ్రాంత న్యాయమూర్తి వైవీ రామకృష్ణ, కాస్మో క్లబ్ కార్యదర్శి వీవీ సోమరాజు. సిహెచ్ వెంకటేశ్వర వర్మ, డాక్టర్ కేఎస్‌పీఎస్ వర్మ, ఏ రాంబాబు, టెన్నిస్ పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి బూన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతల వివరాలు : సింగిల్స్‌లో 55 ఏళ్ళ విభాగంలో విశ్వనాథ్ రాము, పి. కృష్ణపై మీద విజయం సాధించారు. 45 ఏళ్ళ విభాగంలో ఎంపీఎల్ఎన్ రాజు ఎం. జగదీష్‌పై, 65 ఏళ్ళ విభాగంలో వి శ్రీనివాస రెడ్డి ఎల్ రంజిత్‌పై విజయం సాధించారు. 70 ఏళ్ళ పైబడిన విభాగంలో సత్యనారాయణ సింగ్ రాధాకృష్ణమూర్తిపై విజయం సాధించారు. ఎస్‌సి అశోక్ రెడ్డి, కేటీ విజయ్‌కుమార్‌పై విజయం సాధించారు. ఫైనల్స్ ఈ నెల 14వ తేదీవరకూ కాస్మో కల్చరల్ స్పోర్ట్సు కాంప్లెక్స్‌లో నిర్వహించనున్నారు. పోటీల అనంతరం 14వ తేదీ సాయంత్రం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.



సోమవారం టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న నరసాపురం ఆర్డీవో దాసి రాజు

150 టోర్నమెంటుల్లో పాల్గొన్నా
-ఎం. సాయి రాంబాబు, హైదరాబాదు



నా వయస్సు 83 ఏళ్లు. 33 ఏళ్లగా టెన్నిస్ ఆడుతున్నా. ఆరోగ్య సమస్యల్లేవు. ఇప్పటి వరకూ 150 టోర్నమెంట్లలో పాల్గొన్నా. సింగిల్స్‌లో 35 కప్పులు సాధించా. 75 ఏళ్ల దాటిన విభాగంలో ప్రస్తుతం ఆడుతున్నా. టెన్నిస్ ప్లేయర్లకు ఇక్కడ సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. యువత సద్వినియోగం చేసుకోవాలి.

40 కప్పులు గెలుచుకున్నా..
-వి. ధనుంజయులు, శ్రీకాళహస్తి



టెన్నిస్ అంటే ప్రాణం. సుమారు 40 ఏళ్ళుగా ఆడుతున్నా. దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటా. సింగిల్స్ విభాగంలో 10 కప్పులు సాధించా. డబుల్స్ విభాగంలో 30 కప్పులు గెలుచుకున్నాను. 2014లో మద్రాసులో ఉత్తమ ప్లేయర్ అవార్డు అందుకున్నా. ప్రస్తుతం 65 ఏళ్ల దాటిన విభాగంలో ఆడుతున్నా. ఇక్కడ ఏర్పాట్లు చాలా బాగున్నాయి.

టెన్నిస్ కోర్టుల నిర్వహణ బాగుంది
-అంజన్ భట్టాచార్య, కలకత్తా



గత 12 ఏళ్లగా టెన్నిస్ ఆడుతున్నా. 70 ఏళ్ల దాటిన విభాగంలో తలపడుతున్నా. టెన్నిస్ అంటే ఇష్టంతో దేశంలో ఏ ప్రాంతంలో పోటీలు జరిగినా పాల్గొంటా. చిన్నా, పెద్ద పట్టణాలు, నగరాలు అనే తేడా ఉండదు. ఇక్కడ పాలకొల్లు, నరసాపురంలో టెన్నిస్ కోర్టుల నిర్వహణ చాలా బాగుంది. ఈ ప్రాంతం నుంచి యువకులు టెన్నిస్‌లో శిక్షణ పొంది దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకోవాలి.

టెన్నిస్‌తో ఉల్లాసంగా ఉంటున్నా
-ఎం. పురుషోత్తం, తిరుపతి



శని, ఆదివారాల్లో జరిగిన క్వాలిఫై మ్యాచ్‌ల్లో మెయిన్ డ్రాకు క్వాలిఫై అయ్యాను. టీటీడీలో ఇంజనీర్‌గా పనిచేసి రిటైర య్యా. టెన్నిస్ ఆడటంతో ఉల్లాసంగా ఉంటున్నా. ఇక్కడ సౌకర్యాలు బాగున్నాయి. టెన్నిస్ నేర్చుకోవాలనుకునే వారికి శిక్షణ ఇస్తా. ఇక్కడ కోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయి. యువత వినియోగించుకోవాలి.

యువతకు ఉపాధి దిశగా అడుగులు..

- మర్సపూడిలో రమణ్‌సింగ్ ఫుడ్ పార్క్
- సీహెచ్. పోతేపల్లిలో పామాయిల్ డౌన్‌స్ట్రీమ్ ప్రాజెక్టు
- పట్టాయగూడెంలో ఎంఎస్ఎంఈ పార్కు..
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం

(నూజివీడు - ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన దిశగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో నూజివీడు మండలం మొర్సపూడి గ్రామ పరిధిలో రమణ్‌సింగ్ మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటుకు సీఎం నేడు వర్చువల్‌లో శంకుస్థాపన చేయనున్నారు. మూడు ఫేసుల్లో దాదాపు రూ. 102 కోట్లు వ్యయంతో ప్రారంభిస్తున్న ఈ మెగా ఫుడ్‌పార్క్ తొలుత జీరో యాడెడ్ షుగర్‌తో పల్ప్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఎనిమిది వేల మెట్రిక్ టన్నుల వేర్ హౌస్ కోల్డ్ స్టోరేజీలలో ఏర్పాటు కానున్న ఈ ప్రైవేటు సెక్టార్ పరిశ్రమ గోగినేని విజయ్ బాలాజీ, పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుండగా నూజివీడు ప్రాంతంలో దాదాపు 1500 మంది వరకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

లోకేశ్ చొరవతో..

ఈ కర్మాగారం నిర్మించనున్న గోగినేని విజయ్ బాలాజీ గొల్లపల్లివాసి గోగినేని ప్రసాద్ (బాబు) కుమారుడు. ఇతను అమెరికాలో లోకేశ్ చదివిన వర్సిటీలో ఆయనకు సహ విద్యార్థి. ఆయన అమెరికాలోనే స్థిరపడ్డారు. ఇటీవల లోకేశ్ అమెరికాలో పర్యటిం చినపుడు బాలాజీతో మీ సొంతూరిలో అక్కడి రా మెటీరియల్‌తో ఏదైనా పరిశ్రమ స్థాపించాలని కోరడం తో ఆయన ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించినట్లు సమాచారం.

పామాయిల్ డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టు..

ఏలూరు: జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం సీహెచ్. పోతేపల్లిలో 30 ఎకరాల స్థలంలో గోద్రెజ్ ఆగ్రోవెట్ పామాయిల్ డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టుకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. రూ. 208 కోట్లతో ఈ ప్రాజెక్టు రూప కల్పన చేయగా 300 మందిపైగా ఉపాధి కల్పించనున్నారు.

పట్టాయగూడెంలో ఎంఎస్ఎంఈ పార్కు...

చింతలపూడిలోని పట్టాయగూడెంలో 65 ఎకరాల్లో స్థాపించనున్న ఎంఎస్ఎంఈ పార్కులో భాగంగా 20 ఎకరాల విస్తీర్ణంలో 14.5 కోట్లతో మౌలిక వసతుల కల్పించారు. దీన్ని సీఎం వర్చువల్ ప్రారంభిస్తారు.

నేడు మంత్రి నాదెండ్ల రాక

జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్నారు. విజయవాడ నుంచి బయల్దేరి ద్వారకాతిరుమలకు చేరుకుని సీహెచ్. పోతేపల్లిలో గోద్రెజ్ ఆగ్రోవెట్ పరిశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొని, అనంతరం చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారు.





వర్చువల్‌లో నేడు సీఎం ప్రారంభించనున్న ఫుడ్‌పార్క్ (ఇన్‌సెట్) మర్సపూడిలో మెగా ఫుడ్ పార్క్ వ్యవస్థాపకులు గోగినేని విజయ్ బాలాజీ

డ్రోన్ ద్వారా పేకాట శిబిరం గుర్తింపు అరెస్టు



డ్రోన్‌తో పర్యవేక్షిస్తున్న పోలీసులు

నిడమర్రు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతికతో అ సాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టవేస్తున్నామని నిడమర్రు సి.ఐ. రజనీ కుమార్ పేర్కొన్నారు. నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామంలో గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.64 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని కోర్టులో సోమవారం హాజరుపరిచామన్నారు. నిడమర్రు ఎస్ఐ రమేశ్ మాట్లాడుతూ మండలంలో మారుమూల ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, కోడి పందేలు వంటివి నిర్వహిస్తే డ్రోన్‌తో పర్యవేక్షిస్తూ నిఘా పెంచుతామన్నారు. ఈ విధంగా డ్రోన్ ద్వారానే పేకాట శిబిరం పట్టుకున్నామన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తున్న 24 మంది అరెస్ట్

పెదపాడు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అప్పనవీడులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు స్టేషన్ సిబ్బందితో కలిసి దాడి చేసి 24 మంది పందెం నిర్వాహకులను అరెస్ట్ చేసినట్టు ఎస్.ఐ కట్టా శారదా సతీశ్ తెలిపారు. వీరి నుంచి రూ.76,100 నగదుతో పాటుగా రెండు పందెం కోళ్ల, 45 కోడి కత్తులు, 30 సెల్ ఫోన్లు, 14 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చి పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

పెదపాడు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కలపర్రు టోల్‌గేట్ వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి యాత్రికులతో కూడిన టెంపో ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలైనట్టు పెదపాడు ఎస్.ఐ. కట్టా శారదా సతీశ్ తెలిపారు. కాకినాడ జిల్లాకు చెందిన యాత్రికులు యానాం నుంచి అమరావతికి పంచారామాల దర్శనం కోసం వెళ్తుండగా మార్గ మధ్యలో టోల్‌గేట్ వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్‌ను టెంపో ఢీకొంది. ఈ ఘటనలో టెంపోలోని నలుగురు మహిళలతో పాటుగా ఒకరు గాయపడ్డారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు ప్రాంతానికి చెందిన కె. నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఏలూరు క్రైం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నడిరోడ్డుపై పడుకుని ఉన్న ఆవును మోటారు సైకిలిస్టు బలంగా ఢీకొని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. కండ్రికగూడెం ప్రాంతానికి చెందిన పిల్లేటి ధనుంజయరావు(44)కు భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 9వ తేదీ రాత్రి తన ఇంటి నుంచి బయటకు మోటారు సైకిల్‌పై పని మీద వెళ్తున్నాడు. మార్గమధ్యలో దాదాపలవ్ సెంటర్ వద్ద రోడ్డుపై ఒక ఆవు పడుకుని ఉంది. అతి వేగంగా వెళ్లి ఆవును ఢీకొట్టాడు. గాయపడిన ధనుంజయరావును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



భీమవరం రైల్వే స్టేషన్‌లో తనిఖీల దృశ్యం



నరసాపురంలో ఆర్టీసీ బస్సులో తనిఖీలు



జంగారెడ్డిగూడెంలో లాడ్జిని పరిశీలిస్తున్న పోలీసులు

అంతటా హైఅలర్ట్..

ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో ముందస్తు భద్రతా తనిఖీలు - జన సామర్థ్యం ఉన్న ప్రాంతాలపై దృష్టి


ఏలూరు క్రైం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి పేలుళ్ల సంభవించాయి. మెట్రో స్టేషన్ సమీపంలోని గేటువన్ వద్ద పార్కింగ్ చేసిన ఒక కారు నుంచి పేలుళ్ళు సంభవించి పక్కనే ఉన్న అనేక కార్లు, వాహనాలకు పేలుళ్ల సంభవించాయి.ఈ ప్రమాదంలో ఎంత మంది మరణించారు.. ఎంత మంది గాయపడ్డారనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. దేశం మొత్తంగా అప్రమత్త చర్యలను చేపట్టారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివకిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అత్యంత రద్దీ ఉండే ప్రదేశాల్లో పార్కింగ్‌లో ఉన్న వాహనాలను, లగేజీలను బాంబుస్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృతంగా సోమవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్, పవర్‌పేట రైల్వే స్టేషన్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, నూజివీడు, కైకలూరు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల బస్టాండ్లు, వివిధ దేవాలయాల ప్రాంతాల వద్ద పార్కింగ్‌లో ఉన్న వాహనాలను మెటల్ డిటెక్టర్లు, పోలీసు జాగిలాలతో,బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సినిమా హాళ్ళ, వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్కింగ్ వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలు మంగళవారం కూడా కొనసాగించనున్నారు. అంతేకాకుండా రహదారులపై వాహన తనిఖీలు కూడా నిర్వహిస్తు అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ పేలుళ్లతో జిల్లా పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఈ ఘటనల దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో అనేక ఉగ్ర మూలాలు బయట పడిన నేపథ్యంలో ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ముందస్తుగా అప్రమత్తమై ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎస్పీ కేపీఎస్ కిషోర్ ఆదేశాలతో పోలీసులు సోమవారం రాత్రి నుంచే విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో..

భీమవరం క్రైం: పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలతో పోలీసులు అలర్ట్ అయ్యారు. సోమవారం రాత్రి లాడ్జిలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, పార్కింగ్ ప్రదేశాలను, అలాగే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను ఆరా తీస్తున్నారు. అనుమానం కలిగిన వస్తువులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వీఐపీల ఇళ్ల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. భీమవరం డీఎస్పీ ఆర్‌జీ జయసూర్య మాట్లాడుతూ జిల్లా అంతటా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీల ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లాడ్జీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసామర్థ్యం కల్గిన ప్రదేశాలు, పార్కింగ్‌ల్లో వాహనాలను బాంబు స్క్వాడ్‌లు, పోలీసు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. ఢిల్లీ పేలుళ్లపై పూర్తి సమాచారం ఇంకా చేరలేదని అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు.

నరసాపురంలో: ఢిల్లీ పేలుళ్లతో నరసాపురంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి డీఎస్పీ డాక్టర్ శ్రీవేద ఆధ్వర్యంలో బస్టాండ్, రైల్వే స్టేషన్ విస్తృత తనిఖీలు చేస్తారు. అంబేద్కర్ సెంటర్‌లో వాహనాలు నిలుపుదల చేసి క్షుణంగా సోదాలు చేసి పంపారు. రాత్రి పొద్దుపోయే వరకు తనిఖీలు జరుగుతునే ఉన్నాయి. అంబేద్కర్ సెంటర్ నుంచి కృష్ణా జిల్లా వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని నిలుపుదల చేశారు. క్షుణంగా తనిఖీ చేసిన తరువాతే పంపారు. సీఐ దుర్గ ప్రసాద్, ఎస్.ఐలు జయలక్ష్మిలు పాల్గొన్నారు.

వాగులోకి జారిపడి ఒకరి మృతి



ఆగిరిపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తోటపల్లి గ్రామ సమీపంలో గల కుంపిని వాగులోకి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఆగిరిపల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎస్ఐ శుభశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన ఆగిరిపల్లి గ్రామానికి చెందిన వర్షకవి రాజేష్ రాజు (60) పూజకు వాడిన పువ్వులను నీళ్లల్లో వదిలేందుకు ఆదివారం సాయంత్రం గ్రామానికి సమీపంలోని కుంపినీ వాగు వద్దకు వెళ్లి పూలను వాగులో వేసేందుకు దిగగా ప్రమాదవశాత్తు వాగులో జారిపడి కొట్టుకుపోయాడు. రహదారిపై వెళ్ళే వారు గమనించి, పట్టుకునే యత్నం చేసినప్పటికీ జాడ దొరకలేదు. సోమవారం మధ్యాహ్నం జాలర్లకు రాజు మృతదేహం లభ్యమయ్యింది. శవ పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

ఎరకు చిక్కిన ఎలుకలు.. కొనసాగుతున్న విచారణ

ఏలూరు క్రైం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఉన్న మెడికల్ కళాశాల బాలికల వసతి గృహంలో విద్యార్థినులపై ఎలుక దాడి చేసిన సంఘటనపై అధికారులు సత్వర చర్యలు చేపట్టారు. ఈ నెల 7న ఆరుగురు విద్యార్థినులను ఎలుక కరవగా 8వ తేదీన ఒక విద్యార్థిని మరో ఎలుక కరిసింది. మొత్తం ఏడుగురు విద్యార్థినులు ఎలుకల దాడికి గురయ్యారు. హాస్టల్‌లో ఎలుక బోన్లను, గమ్ ప్యాడ్‌లను ఏర్పాటు చేయడంతో సోమవారం ఉదయానికి రెండు ఎలుకలు పట్టుబడ్డాయి. వైద్య విద్యార్థినులపై ఎలుకల దాడి ఘటనకు సంబంధించి విద్యార్థినుల వసతి గృహ అధికారులకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో బాలిక వసతి గృహ అధికారిణి, ఇద్దరు సహ వసతి గృహ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సావిత్రి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షించాలని ఆదేశించామన్నారు.ఎలుకల కట్టడికి సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

దాడి చేసిన తొమ్మిది మంది అరెస్టు



విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీవేద

యలమంచిలి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్యపేట గ్రామంలో ఈ నెల 8న రాత్రి విధులు నిర్వహించడానికి వెళ్లిన హోంగార్డు దిగమర్తి సత్యనారాయణపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్టు నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద తెలిపారు. యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ రాత్రి ఆర్యపేట గ్రామం పెదపేట ప్రధాన రహదారిపై కొంత మంది వ్యక్తులు బహిరంగంగా మద్యం తాగుతూ న్యూసెన్స్ చేస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమాచారం మేరకు హోంగార్డు దిగమర్తి సత్యనారాయణ ఘటనాస్థలానికి వెళ్లగా 9 మంది వ్యక్తులు హోంగార్డును తిట్టి, అతని సెల్ ఫోన్ లాక్కుని, దాడి చేశారని డీఎస్పీ తెలిపారు. దీనిపై హోంగార్డు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. నిందితులను నరసాపురం కోర్టుకు హాజరుపరుస్తున్నామని డీఎస్పీ తెలిపారు. సీఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ కె.గుర్రయ్య ఉన్నారు.

యాదవ కార్పొరేషన్‌కు 5వేల కోట్లు కేటాయించాలి

ఏలూరు రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో యాదవ కార్పొరేషన్‌కు 5వేల కోట్లు కేటాయించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి, జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఏపీ పర్యటనలో భాగంగా సోమవారం ఏలూరు వచ్చి యాదవ సంఘ భవనంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవులకు ప్రతీ బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2026 ఫిబ్రవరి 8న తెలంగాణలోని తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో జరిగే ప్లీనరీని జయప్రదం చెయ్యాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

కామవరపుకోట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో పలువురు క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం అనంతలక్ష్మి కోటేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.రవి తెలిపారు. 9వ తరగతి చదువుతున్న మరీదు సంధ్యారాణి అండర్-14 బాలికల కబడ్డీ జట్టుకు ఎంపికైందని, ఈ నెల 21 నుంచి మచిలీపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. ఈ మేరకు సంధ్యారాణిని అధ్యాపకులు, స్థానికులు అభినందించారు.

తంగెళ్లమూడిలో జాతరకు నిర్ణయం

ఏలూరుకార్పొరేషన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తంగెళ్లమూడిలో గంగానమ్మ జాతరను నిర్వహించేందుకు కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ఈ నెల 27న అమ్మవారికి ముడుపు కట్టడం, పందిరి రాట వేసే కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్ణయించారు. 2026 జనవరి 9న అమ్మవారి నగర సంచారం, 12న అమ్మవారిని మేళతాళాలతో మేడల్లోకి ప్రవేశపెట్టడం, ఫిబ్రవరి 1న నల్లమారెమ్మ అమ్మవారిని మేడల్లో ప్రవేశపెట్టడం, సాగనంపడం, 8న అమ్మవారికి మొదటి కుంభం, 9న కొర్లబండితో అమ్మవారిని సాగనంపే కార్యక్రమంతో తంగెళ్ళమూడి జాతర ప్రక్రియ ముగుస్తుందని జాతర నిర్వాహకులు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భీమడోలు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్ణీత సమయానికి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గుండుగొలను గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సంచుల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. తేమ శాతం తదితర సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నగరంలో వైభవంగా జాతర

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు నగర వీధుల్లో తూర్పు వీధిలోని గంగానమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పురవీధుల్లో జాతర నియమాల ప్రకారం కొర్లబండి తయారీకి ఎంపిక చేసిన వేప చెట్టుకు ముందుగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తజనంతో విచిత్ర వేషాలు, కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నగరంలో ప్రదర్శన జరిపారు. పవిత్రమైన శ్రీమానుకు పసుపు, కుంకుమలు రాసి మంగళ హారతులు, సాంబ్రాని దూపాలు వేసి అడుగడుగునా భక్తిశ్రద్ధలతో భక్తులు ఆరాధించారు.

దళారుల చేతిలో మోసపోవద్దు

» జనసేన మండలాధ్యక్షుడు ఆదినారాయణ

వేలేరుపాడు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): దళారుల మాయమాటలు నమ్మి పోలవరం నిర్వాసితులెవ్వరూ మోసపోవొద్దని జనసేన మండలాధ్యక్షుడు ఆదినారాయణ తెలిపారు. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు ప్రభుత్వం పోలవరం పరిహారాన్ని జమ చేసిందని, జనవరిలో ఖాతాల్లో జమ కానీ నిర్వాసితుల జాబితా తమ దగ్గర ఉంచుకున్న దళారులు ప్రస్తుతం జమవుతున్న సొమ్ములు తాము చేసిన పైరవీల కారణంగానే ఖాతాల్లో జమవుతున్నాయని మాయమాటలు చెప్పి నిర్వాసితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే నాన్‌లోకల్ పేరిట జాబితాల్లో పేరు లేనివారికి కూడా తాము పరిహారం ఇప్పిస్తామని చెప్పి ముందుగానే ప్రామిసరీనోట్లపై సంతకాలు పెట్టించుకుంటున్నట్లు తెలిసిందన్నారు. ఎవరైన దళారులు ఒత్తిడి తెస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు. అధికారులు కూడా దళారుల ప్రమేయంపై దృష్టి సారించాలని కోరారు.

పారిజాతగిరిలో రమా సత్యనారాయణ స్వామి వ్రతం

జంగారెడ్డిగూడెం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతంలో 150 మంది దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు, రుషికేశ్, కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈవో కలగర శ్రీనివాస్ భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. గోకులతిరుమల పారిజాతగిరి దేవస్థాన కమిటీ చైర్మెన్ అల్లూరి రామకృష్ణ, కన్నా కృష్ణ, అన్నాప్రగడ వీర రాఘవులు, మద్ది ప్రసాద్, ప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అబ్బిన దత్తాత్రేయ, ఇళ్ల రామ్మోహనరావు, దండు ధనరాజు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి సీపీ బ్రౌన్ కృషి



పెదవేగి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలుగు నిఘంటువు రూపకర్త చార్లెస్ ఫిలిప్(సీపీ బ్రౌన్) బ్రౌన్ దేశప్రజలకు స్ఫూర్తి ప్రదాత అని పెదవేగి శాఖా గ్రంథాలయ గ్రంథపాలకుడు సీహెచ్.గంగాధరరావు అన్నారు. సీపీ బ్రౌన్ 227వ జయంతిని పురస్కరించుకుని పెదవేగి శాఖాగ్రంథాలయంలో సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగాధరరావు మాట్లాడుతూ బ్రిటీషర్ అయిన సీపీ బ్రౌన్ తెలుగు భాష వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారన్నారు. తెలుగు నిఘంటువును రూపొందించడంతో పాటు తెలుగు భాష నిర్మాణం వ్యాకరణ నియమాలను ఆంగ్లంలో వివరించి, తెలుగు భాష ఖ్యాతిని పెంచారన్నారు. తెలుగు వ్యాకరణం, నిఘంటువు, సాహిత్యం వంటి రంగాల్లో బ్రౌన్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా సీపీ బ్రౌన్ పుస్తకాలను ప్రదర్శనతో పాటు ఆయన విశిష్టతను పాఠకులకు పరిచయం చేశారు.

కోనసీమ శెట్టిబలిజ కార్తీక వనసమారాధనకు తరలిరావాలి

జంగారెడ్డిగూడెం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అమలాపురంలో ఈ నెల 16న జరగబోయే కోనసీమ శెట్టిబలిజ కార్తీక వనసమారాధన, ఆత్మీయ సమ్మేళనానికి ఏలూరు జిల్లా నుంచి భారీ స్థాయిలో శెట్టిబలిజలు తరలి రావాలని రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అమలాపురంలో శ్రీసత్తెమ్మగుడి సమీపంలోని కలిగినీడి త్రినాథరావు సిటీ ఖాళీ స్థలంలో వనసమారాధన జరుగుతుందన్నారు. శెట్టిబలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : చింతమనేని



పెదవేగి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆశాఖాధికారికి సూచించారు. ఏపీ రాష్ట్రప్రభుత్వ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) విభాగం ఏలూరు ఈఈగా బాధ్యతలు చేపట్టిన రంగనాథ స్వామి, పెదవేగి మండలం దుగ్గిరాల కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు.

దివ్యాంగులకు బాసటగా..

(5వ పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో దివ్యాంగుల నుంచి భారీగా డిమాండ్ ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒక్కసారి మాత్రమే అందజేశారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆ పార్టీ నేతలు సిఫార్సు చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తూ కొద్ది మందికే అందించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదిగో ఇచ్చేస్తున్నామంటూ మరోసారి జిమ్మిక్కులు చేశారు. కానీ త్రిచక్ర వాహనాలు ఇవ్వలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరం నుంచే దివ్యాంగుల సంక్షేమంపై దృష్టి సారించింది. త్రిచక్ర వాహనాలు అందించడంతోపాటు ఏటా ఇదేస్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

నేడు జీరో సబ్జెక్టు టీచర్ పాఠశాలలకు

క్లస్టర్ ఉపాధ్యాయుల నియామకం

(5వ పేజీ తరువాయి)

మంది స్కూల్ అసిస్టెంట్ కేడర్ టీచర్లను క్లస్టర్ టీచర్లుగా నగరంలోని 3 క్లస్టర్ హైస్కూళ్లలో నియమించారు. ఎవరైనా ఉపాధ్యాయుడు సెలవుపెట్టిన రోజుల్లో బోధనకు ఆటంకం కలుగకుండా ప్రత్యామ్నాయంగా క్లస్టర్ టీచర్లను అక్కడికి తాత్కాలికంగా పంపించి వారి సేవలను వినియోగించుకునేందుకే క్లస్టర్ ఉపాధ్యాయులను ప్రత్యేకించారు. తాజాగా జీరో సబ్జెక్టు టీచర్ల సమస్య తలెత్తడంతో క్లస్టర్ టీచర్లనుంచి 8 మంది స్కూల్ అసిస్టెంట్లను, ఇద్దరు ఎస్జీటీలను తాత్కాలిక ప్రాతిపదికన ఏలూరు రూరల్, పెదపాడు మండలాల్లోని సంబంధిత హైస్కూళ్లలో నియమించడానికి ఉత్తర్వులు జారీచేయాలని నిర్ణయించారు. మున్సిపల్ టీచర్ల సర్వీసులను పాఠశాల విద్యాశాఖలో విలీనంచేసినందున శాఖాపరంగా క్లస్టర్ టీచర్ల నియామకంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాబోవని అధికారవర్గాలు వెల్లడించాయి.



పెదవేగిలో శివపార్వతులు



మండలపర్రు ఉమానీలకంఠేశ్వరుడు



లింగపాలెంలో సామూహిక పూజలు చేస్తున్న దంపతులు



ఏలూరులో రేవు లింగేశ్వరస్వామి

ఘనంగా కార్తీక పూజలు

శైవ క్షేత్రాలు కిటకిట - పలు ఆలయాల్లో మహిళల సామూహిక పూజలు

ప్రత్యేక ఏర్పాట్లు చేయించిన అధికారులు - మార్మోగిన ఆలయాలు

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలోని మూడవ సోమవారం కావడంతో నగరంలోని పలు డివిజన్లలోని శివాలయాల వద్ద భక్తులు విశేష పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామికి భక్తులు తలార చన్నీటి స్నానం చేసి సమీప శివాలయాలకు వెళ్లి అభిషేకాలు, బిల్వార్చనలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. శివనామ స్తోత్రాలను పఠించారు. ధ్వజస్తంభాల వద్ద కార్తీక దీపాలను వెలిగించి ఆరాధించారు. దూపదీప దానాలు, బ్రాహ్మణులకు స్వయంపాక దానాలు నిర్వహించారు. ధ్వజ స్తంభాల వద్ద పలువురు భక్తులు 365 ఒత్తులు వెలిగించుకుని ఆరాధించారు. ఈ మేరకు నగరంలో శివాలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. దక్షిణపువీధిలోని జరాపహరేశ్వర స్వామి, మార్కండేయస్వామి, అగ్రహారంలోని ప్రతాప కాశీ విశ్వేశ్వరస్వామి, పత్తేబాదలోని చౌడేశ్వరి రామలింగేశ్వరస్వామి, చెన్నా మల్లేశ్వరస్వామి, ఆదివారపుపేటలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి, పవరుపేటలోని కాశీ విశ్వేశ్వరాలయం, బావిశెట్టివారి పేట, నాగేశ్వరపురంలోని కాశీ విశ్వేశ్వరాలయాల వద్ద భక్తులు శివపూజలతో ఆరాధించారు. సత్యనారాయణపేటలోని రేవులింగేశ్వరస్వామి ఆలయం వద్ద కార్తీక సోమవారం నేపథ్యంలో స్వామికి గంధంతో చందనాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరుభొట్ల వెంకటేశ్వరరావు, యాజ్ఞిక బ్రహ్మ వీరుభొట్ల కృష్ణకుమార్ శర్మలు భక్తులతో వారి గోత్రనామాలతో అర్చనలు జరిపారు.

● పెదవేగి: కార్తీకమాసం, మూడో సోమవారం శైవక్షేత్రాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. మండలంలోని అన్ని శైవక్షేత్రాల్లోనూ తెల్లవారు జాము నుంచే భక్తుల తాకిడి ప్రారంభమైంది. పెదవేగిలోని పురాతన శివాలయంలో సోమవారం తెల్లవారు జామున 3.30 గంటల నుంచి ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు తిప్పాభట్ల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో పూజాధికార్యక్రమాలు నిర్వహించారు.

● నిడమర్రు: కార్తీక సోమవారం సందర్భంగా శివ నామస్మరణతో దేవాలయాలన్నీ మార్మోగాయి. మండలపర్రులో ఉన్న ఉమానీలకంఠేశ్వర పంచాయతన క్షేత్రంలో ఉదయం నుంచి స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి విశిష్టంగా నిర్వహించిన పంచ హారతుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ కొలనులో నిర్వహించిన గంగా హారతి భక్తులను అలరించింది. ఆలయ ధర్మకర్త సరిపల్లె శంకరం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

● లింగపాలెం:కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించి ఆలయ పుష్కరిణిలో వదులుతూ భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. భక్తులు రెండో అన్నవరంగా పిలుచుకునే రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే ఆలయ అర్చకులు, భక్తులు స్వామికి పంచామృతాలు,సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు కార్తీకమాస విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

సీఆర్ఆర్ విద్యార్థుల వందేమాతరం ర్యాలీ



సీఆర్ఆర్ ర్యాలీలో పాల్గొన్న పోలీసులు

ఏలూరు అర్బన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక సీఆర్ఆర్ పీజీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు పట్టుకుని వందేమాతరం గీతాలాపన చేస్తూ సాగిన ప్రదర్శన హైలెట్‌గా నిలిచింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ర్యాలీతో నగర వీధుల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ప్రతీ గ్రామం, కూడళ్లలో ఈ గీతాన్ని ఆలపించాలని, దీని వల్ల యువతలో దేశం పట్ల భక్తిభావం పెరుగుతుందన్నారు. పీజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.ఎస్.బాబు యలమర్తి మాట్లాడుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమస్త జాతిని మేలుకొల్పి ఒకటిగా చేసిన మహోద్యమ సమరనినాదమే వందేమాతరం గీతమన్నారు. కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రామరాజు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.









విశేష అలంకరణలో స్వామి వారి రథం, ప్రభ.. కోలాటం వేస్తున్న చిన్నారులు.. ప్రత్యేక అలంకరణలో స్వామి

నేత్రపర్వంగా శివయ్యకు ప్రభోత్సవం

ద్వారకాతిరుమల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): గంగాపార్వతీ సమేతంగా కొలువుతీరిన శివయ్యకు సోమవారం రాత్రి క్షేత్రపుర వీధుల్లో జరిగిన ప్రభోత్సవం భక్తులను అలరించింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అఘోరా వేషధారణలు, భక్తుల శివనామస్మరణల నడుమ జరిగిన ఈ ఉత్సవం చూపరులకు నేత్రపర్వమైంది. ముందుగా విశేషంగా అలంకరించిన అశ్వాలతో కూడిన రథంపై స్వామి, అమ్మవార్లను ఉంచి అలంకరించారు. అనంతరం హారతులిచ్చారు. ఆ తరువాత ఈ వాహనం క్షేత్ర పురవీధులకు రాగా ప్రతీ ఇంటి ముందు భక్తులు దర్శించి హారతులు పట్టారు. అలాగే ఆలయంలో శివలింగ ఆకారంలో ప్రమిదలను ఉంచి వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని జరిపారు. రథం ముందు కోలాట ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

డీఈవో కార్యాలయానికి ఇక అంతా మంచే!


» సిద్ధాంతి సూచనలతో గుంత పూడ్చివేత!



డీఈవో కార్యాలయం ఎదుట పూడ్చిన గుంత

ఏలూరు అర్బన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖకు తరచూ ఎదురవుతున్న అపవాదులు, నలువైపుల నుంచి వస్తోన్న నిందలు, ఆరోపణలు, అవాంఛనీయ పరిణామాలకు డీఈవో కార్యాలయానికి ఎదురుగా ఉన్న భారీ గుంతే కారణమని పండితులు తేల్చిచెప్పడంతో హడావిడిగా ఆ గుంతను పూడ్చేశారు. ఇటీవల కాలంలో పలు విషయాల్లో జిల్లా విద్యాశాఖకు జిల్లా అధికారులు మొదలుకుని రాష్ట్ర ఉన్నతాధికారుల వరకు చీవాట్లు పడుతున్నాయి. నాలుగేళ్లక్రితం కొత్తగా నిర్మించిన భవనంలోకి ప్రవేశించిన నాటి నుంచి టెన్త్ ఫలితాల్లో జిల్లా వెనుకబడటం, విద్యాకార్యక్రమాల అమలులో ఆశించిన పనితీరు కనబరచకపోవడం, ఉపాధ్యాయ సంఘాల నిరసనల హోరు, కార్యాలయంలోనూ వివిధ విభాగాల మధ్య సఖ్యత కొరవడటం, అధికారుల మధ్య సమన్వయ లోపం, తదితర పరిస్థితులకు డీఈవో కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదురుగా ఉన్న భారీ గుంతే కారణమని కొంతకాలంగా అనుమానించారు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం రేలంగి సిద్దాంతిని డీఈవో కార్యాలయానికి తీసుకొచ్చి వాస్తు విషయాలను చూపించారు. సిద్ధాంతి ఇచ్చిన సూచనల మేరకు డీఈవో ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న భారీగుంతను శని, ఆదివారాల్లో ట్రాక్టర్లపై మట్టిని రప్పించి పూడ్చేశారు. త్వరలోనే ఇక్కడి గుంతను సిమెంటు కంకరతో పటిష్టవంతంచేసి, అక్కడ జాతీయజెండా దిమ్మెను నిర్మించనున్నట్టు డీఈవో కార్యాలయవర్గాలు వెల్లడించాయి. గుంత పూడ్చివేతతో డీఈవో కార్యాలయానికి ఇక మంచి రోజులువస్తాయని, ఇక పది పరీక్షల్లోనైతం టాప్‌స్థానంలో నిలవడానికి గుంత పూడిక సహకరిస్తుందని బావిస్తున్నారు. వేచిచూడాలి మరి..

పెద్ద వాగుకు మరమ్మతులు చేపట్టాలి



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న నాయకులు

ఏలూరు రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పెదవాగు ప్రాజెక్టు మర్మతులు చేపట్టి గిరిజన రైతులను ఆదుకోవాలని, దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములను పట్టాలు చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, రాష్ట్ర విభజన అనంతరం పెదవాగు ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రాజెక్టు విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కనీసం మరమ్మతులకు నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. 2024 జూలై 18 వరదల ధాటికి భారీ గండిపడి తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. తక్షణం రెండు ప్రభుత్వాలు సమన్వయంతో సంయుక్త కార్యాచరణ చేపట్టి ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, బాడిస రాము, పుప్పాల కన్నబాబు, నాయకులు ముక్కంటి రవి, చిన్నయ్య, మడకం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వేదికలతో నూతన ఆవిష్కరణలు

పెదపాడు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఐఈఈఈ వంటి అంతర్జాతీయ వేదికలు విద్యార్థులను పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా ముందుకు నడిపిస్తాయని విశాఖకు చెందిన ఐఈఈఈ చాప్టర్(విశాఖ బే సెక్షన్) ప్రొఫెసర్ ఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. వట్లూరులోని సర్‌సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ)డే వేడుకలు, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ చాప్టర్ ఆవిష్కరణ సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధ్యాపకులు వృత్తి పరమైన సంఘాల సభ్యత్వం ద్వారా అంతర్జాతీయ పరిచయాలు, పరిశోధన అవకాశాలు పొందవచ్చన్నారు. మరో ప్రొఫెసర్ డాక్టరు పి.శివకుమార్ మాట్లాడుతూ స్టూడెంట్ యాక్టివిట్ కమిటీ (ఎస్ఏసీ), కంప్యూటర్ సొసైటీ చాప్టర్ ప్రారంభం విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలకు, ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్, డీప్ లెర్నింగ్ వంటి రంగాల్లో పరిశోధనలకు ప్రోత్సాహాన్నిస్తుందన్నారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రిడిక్షన్ మోడల్స్ మరియు వాటి అప్లి కేషన్లపై చర్చించారు.

కార్తీన వనసమారాధనకు ఎంపీకి ఆహ్వానం

దెందులూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): యాదవ్ సంఘం ఈ నెల 16న గోపాన్నపాలెం వ్యాయామ కాలేజీలో నిర్వహించే కార్తీక వన సమారాధనకు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్‌ను సంఘ జిల్లా అధ్యక్షులు ముమ్మడి చింతయ్య యాదవ్ ఆహ్వానించారు. సోమవారం ఏలూరులోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంఘ నాయకులు కాట్రు బాలు, నియోజకవర్గ అధ్యక్షులు తలకొండ జమలయ్య, కార్యదర్శి నున్న లక్ష్మణ్‌లు ఆహ్వాన పత్రిక అందజేశారు.

సమస్యలు నా దృష్టికి తీసుకురండి

ఏలూరుటూటౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ అన్నారు. సమస్యలు తన దృష్టికి రావడంలేదని దాంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉంటున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను ఎంపీ కార్యాలయానికి చేరవేస్తే ఆ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సామాన్య ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంపికైన కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వండి

చింతలపూడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన కానిస్టేబుళ్ల శిక్షణను తక్షణమే ప్రారంభించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కో-కన్వీనర్ తుర్లపాటి రాజు కోరారు. పోలీస్ శాఖలో 2022 నవంబరులో విడుదలైన కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్ ప్రకారం ఫిజికల్ టెస్టులు, మెడికల్ టెస్టులు పూర్తి చేశారని, సుమారు 6 వేల 100 మందికి నియామక ప్రక్రియలో విజయవంతమై పోలీసు శాఖలో శిక్షణ ప్రారంభంకావాలనే ఆశతో ఎంపికైన వారు ఎదురు చూస్తున్నారని, ఈ ప్రక్రియ ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణా తరగతులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం శిక్షణ షెడ్యూల్‌ను విడుదల చేయాలని, శిక్షణ కార్యక్రమం తక్షణం ప్రారంభించాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించాలని తహసీల్దార్ ప్రమద్వరకు వినతి పత్రం అందజేశారు. మండల నాయకులు నక్కా వంశీ కూడా పాల్గొన్నారు.

గండిగూడెం రోడ్డు అభివృద్ధి చేయాలి

టి.నర్సాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): టి.నర్సాపురం పంచాయతీలోని గండిగూడెం ప్రధాన రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు. గ్రామ పెద్ద కొరివి శేషారావు గ్రామస్థులతో కలిసి మాట్లాడుతూ తమ గ్రామంలో సుమారు 450కి పైగా కుటుంబాలు వ్యవసాయ ప్రధాన వృత్తిగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. రహదారి గుంతలమయంగా మారడంతో ప్రయాణానికి ఇబ్బంది కలుగుతోందని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు, కొరివి వెంకటేశ్వరరావు, మస్యం వెంకటేశ్వరరావు, కొరివి నాగేశ్వరరావు, పిన్నిబోయిన వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి వినోద్, రాగం సత్యనారాయణ, రామారావు, చిన్ని, కూనయ్య, కొండపల్లి రాము, కొరివి సాయిబాబా పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులకు మధ్యాహ్న భోజనం

ఏలూరు రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అక్షయ ఫౌండేషన్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారులకు మధ్యాహ్నం భోజనాన్ని పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమానికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి అర్జీదారులు వచ్చి తమ సమస్యలను విన్నవిస్తుంటారు. తిరిగి వెళ్లే సమయంలో ఆహారం కోసం అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పిర్యాదుదారులకు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పిర్యాదుదారులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని ఆదేశించారు. దీంతో చల్లటి మంచినీళ్ళతో పాటు, ఫిర్యాదుదారులకు రుచికర భోజనాన్ని అందజేశారు. కలెక్టర్ నిర్ణయంతో అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న టైలర్‌కు సాయం

కొయ్యలగూడెం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురైన ఒక టైలర్‌కు మండలంలోని టైలర్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కన్నాపురం గ్రామానికి చెందిన టైలర్ రాజేశ్ ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య సేవలకు ఇబ్బందిపడటంతో టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజు తెలిపారు. ఆపదలో ఉన్న టైలర్స్‌కు తమ సంఘం ఎల్లప్పుడూ ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండలంలోని టైలర్స్ పాల్గొన్నారు.

13న లోక్ అదాలత్

భీమడోలు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఈ నెల 13వ తేదీన జరిగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమడోలు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్ పర్సన్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.ప్రియదర్శిని నూతక్కి తెలిపారు. రాజీ యోగ్యమైన అన్ని కేసులు, సివిల్ దావాలు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, ఇంటి, నీటిపన్ను వివాదాలు తదితర కేసులు పరిష్కరించం జరుగుతుందని, కక్షిదారులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

దెందులూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ చదువుకోవాలనేదే విజన్ లయన్స్ క్లబ్ లక్ష్యమని ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జరజాపు రంగారావు అన్నారు. సోమవారం మండలంలోని ఉండ్రాజవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో క్లబ్ ప్రతినిధి రమణమూర్తితో కలిసి రంగారావు విద్యార్థులకు సామగ్రిని అందజేశారు.

కోడి పందేలపై దాడి

చింతలపూడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పట్టాయిగూడెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో చింతలపూడి పోలీసులు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.10 వేల 400 నగదు, నాలుగు పందెం కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సతీశ్ కుమార్ తెలిపారు.

ఘనంగా కార్తీక భోజనాలు

పోలవరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం పురస్కరించుకుని మండలంలో పలు చోట్ల వన భోజనాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని వినోద్ తోటలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన భోజనాల్లో సుమారు మూడు వేల మంది పాల్గొన్నారు. పోలవరం పోలీస్, మండల ప్రజా పరిషత్, తహసీల్దారు కార్యాలయం ఇతర ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఈ వన భోజనాల్లో పాల్గొన్నారు. నూతనగూడెం వినాయకుడి ఆలయం వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహించారు.

రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ

దెందులూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నిరంతర సాధనతోనే విజయం సాధ్యమని రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ కాంపిటేషన్ అబ్జర్వర్ పి.రమేశ్ అన్నారు. కృష్ణా జిల్లాలో గత రెండ్రోజులుగా జరుగుతున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో దెందులూరు మండలం మేదినరావుపాలెం జడ్పీ పాఠశాల ప్లస్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.హిమ వంశీ కృష్ణ రెజ్లింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారని వ్యాయామ ఉపాధ్యాయుడు రవిబాబు, హైస్కూల్ హెచ్ఎం సురేశ్ కుమార్ తెలిపారు.



రాష్ట్ర స్థాయికి శ్రీసూర్య విద్యార్థులు

ఏలూరురూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా స్థాయిలో విద్యార్థులకు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని శ్రీసూర్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కొండపల్లి చంద్రశేఖరరావు తెలిపారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రాంగణంలో కోకో పోటీలు నిర్వహించగా ఎస్.కె. మోబినా, ఎం.హర్షిత, లాంగ్ జంప్‌లో డి.సత్య మణికంఠ, 400 మీటర్ల హడిల్స్‌లో ఏ వివేక్ ఎంపికయ్యారని తెలిపారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, కొత్తూరు గ్రామ కాపురస్తులు రామినేని శ్రీనివాసరావు గారి భార్య రామినేని వాణ్రేవి అను నేను నాకు చెందిన వట్లూరు గ్రామంలో ఆర్.ఎస్.నెం.1156లో య.0.79లు, మరియు య.0.21లు భూమికి సంబంధించిన దస్తావేజు నెం.4309/1997, మరియు 4310/1997. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లు కొత్తూరు మా ఇంటి నుండి పెదపాడు MRO గారి ఆఫీసుకు వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబరుకు తెలుపగలరు. సెల్ : 86882 92198

నేడు జిల్లాకు మంత్రి నాదెండ్ల రాక

ఏలూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్నారు. విజయవాడ నుంచి బయల్దేరి ద్వారకాతిరుమలకు చేరుకుని సీహెచ్. పోతేపల్లిలో గోద్రెజ్ ఆగ్రోవెట్ పరిశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొని, అనంతరం చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారు.

రేపు వాహనాల వేలం

నూజివీడు టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ దాడుల్లో పట్టుబడిన వాహనాలు వేలం పాటను బుధవారం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎ. మస్తానయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూజివీడు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 20 ద్విచక్ర వాహనాలను బుధవారం వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే వారు పది శాతం ధరావతును చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలి: మంత్రి


విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి పార్థసారథి

ముసునూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రోత్సాహలతో విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మాక్ అసెంబ్లీకి ఎంపికైన రమణక్క పేట జడ్పీ పాఠశాల విద్యార్థిను లు ఉప్పే అనిత, ఉప్పే దివ్యలను మంత్రి పార్థసారథి సోమవారం అభినందించారు. ఈ నెలలో అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో అసెంబ్లీలో మాట్లాడే అవకాశాన్ని నియోజకవర్గ స్థాయిలో ఇద్దరు బాలికలు సాధించడం సంతోషకరమని మంత్రి అన్నారు. అసెంబ్లీలో నూజివీడు నియోజకవర్గ సమస్యలతోపాటు మీ సూచనలను సైతం నిర్భయంగా మాట్లాడాలని బాలికలను మంత్రి ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మంత్రిని బాలికలు, ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్ రాజా, నియోజకవర్గ జనసేన నాయకుడు పాశం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా గజ్జల గణేష్


మంత్రి లోకేశ్‌తో గణేశ్

మండవల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇస్తోంది. ప్రభుత్వం సోమవారం రాష్ట్ర సగర, ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవుల జాబితాను విడుదల చేసింది. మండవల్లి మండలం తెలుగుదేశం పార్టీకి చెందిన గజ్జల గణేష్‌ను కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి నియమించినట్లుగా వెల్లడించారు. గణేష్ ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేశారు. ఈ మేరకు గుర్తింపు లభించిందని గణేష్ తెలిపారు. ఈ పదవి వచ్చేందుకు సహకరించిన నాయకులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, టీడీపీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా చలపతిరావు



కలిదిండి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా కలిదిండి మండలం ఎస్.ఆర్పీ అగ్రహారం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు నల్లగోపుల చలపతిరావు సోమవారం నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆయన జనసేన పార్టీ బలోపేతానికి లేబర్ సంక్షేమానికి ఎనలేని కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నియమించటంపై ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.


చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో ప్రదర్శన

సిటిజన్స్ ఫోరం ప్రదర్శన

నూజివీడు టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ప్రాంత వాసుల సెంటి మెంట్‌ను గౌరవిస్తూ మంత్రివర్గ సమావేశం నూజివీడు నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో నూజివీడు సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ థాంక్యూ సీఎం సార్ అంటూ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు, సిటిజన్ ఫోరం ప్రతినిధి, మల్లిపూడి రాజశేఖర్ కుమార్, విద్యా సంస్థల అధినేత పీవీ కుమార్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు సెంటిమెంట్‌ను గౌరవిస్తూ తిరిగి ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఆ హామీని నిలబెట్టుకున్నారన్నారు. సిటిజన్ ఫోరం ప్రతినిధి న్యాయవాది సయ్యద్ ఫరూక్, బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు, డాక్టర్ రమణయ్య, యోగకుమార్, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు కోలాహలం రాజు, దేవదాయ శాఖ మాజీ అధికారి రాజారాంమోహన్‌రావు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజా సంఘాలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి : జయమంగళ


గురజలో జనసేన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ వెంకటరమణ

ముదినేపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ అన్నారు. గురజలో సోమవారం ఆయన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ మండల కన్వీనర్ వీరంకి వెంకటేశ్వరరావు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి పార్టీ కమి టీల ఏర్పాటుకు, అనుబంధ విభాగాల కమిటీల నిర్మాణానికి జనసైనికులు, వీరమహిళలు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం విజయాలను కూడా ప్రచారం చేయాలన్నారు. జనసేన జిల్లా, మండల నాయకులు అబ్బిశెట్టి నాగబాబు, వర్రె హనుమాన్ ప్రసాద్, భూపాల నాని, మోటేపల్లి హనుమ, పోకల దేవేంద్ర గోపాలకృష్ణ, కైకలూరు, కలిదిండి, మండవల్లి మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చాట్రాయి, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు, కట్టా నాగ దుర్గారావు కోరారు. నరసింహారావు పాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ 24 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. నాయకులు మరిడి చిట్టిబాబు, చిమట బోయన పుల్లారావు, వెంకటేశ్వరరావు, నక్కా రాము, ప్రదీప్, ఖురానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడి గుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.475

యువతకు ఉపాధి దిశగా అడుగులు..

- మర్సపూడిలో రూ. 102 కోట్లతో రమణ్‌సింగ్ ఫుడ్ పార్క్
- సీహెచ్. పోతేపల్లిలో పామాయిల్ డౌన్‌స్ట్రీమ్ ప్రాజెక్టు
- పట్టాయగూడెంలో ఎంఎస్‌ఎంఈ పార్కు...
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

(నూజివీడు - ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన దిశగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రైవేటు పబ్లిక్ సెక్టార్లలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నూజివీడు మండలం మర్సపూడి గ్రామ పరిధిలో రమణ్‌సింగ్ మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటుకు సీఎం నేడు వర్చువల్‌లో శంకుస్థాపన చేయనున్నారు. మూడు ఫేసుల్లో దాదాపు రూ. 102 కోట్లు వ్యయంతో ప్రారంభిస్తున్న ఈ మెగా ఫుడ్‌పార్క్ తొలుత జీరో యాడెడ్ షుగర్‌తో పల్ప్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా నూజివీడు ప్రాంతంలో విస్తారంగా ఉన్న మామిడి, జామతో పాటు బొప్పాయి పంటలను పల్పుగా మార్చడంతో పాటు ఫ్రెష్ ఫ్రూట్‌ను సైతం జర్మనీ, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ పరిశ్రమ ద్వారా 34 ఎకరాలలోని మామిడి, జామ వాటి పంటలను సేకరించి అవకాశం ఉంటుంది. ఎనిమిది వేల మెట్రిక్ టన్నుల వేర్ హౌస్ కోల్డ్‌స్టోరేజీలలో ఏర్పాటు కానున్న ఈ ప్రైవేటు సెక్టార్ పరిశ్రమ గోగినేని విజయ్ బాలాజీ, పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుండగా నూజివీడు ప్రాంతంలో దాదాపు 700 మందికి ప్రత్యక్షంగా మరో ఎనిమిది వందల మంది వరకు పరోక్షంగా మొత్తంగా 1500 మంది వరకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

థాంక్యూ లోకేశ్ అంటున్న నూజివీడు యువత

నూజివీడు మండలం మర్సపూడి-గొల్లపల్లి గ్రామాల మధ్య ప్రైవేటు సెక్టార్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వెనుక మంత్రి నారా లోకేశ్ ఉంది. ఈ కర్మాగారం నిర్మించనున్న గోగినేని విజయ బాలాజీ గొల్లపల్లివాసి గోగినేని ప్రసాద్ (బాబు) కుమారుడు. ఇతను అమెరికాలో లోకేశ్ చదివిన వర్సిటీలో ఆయనకు సహ విద్యార్థి. విద్య పూర్తయిన తర్వాత ఆయన అమెరికాలోనే స్థిరపడ్డారు. ఇటీవల లోకేశ్ అమెరికాలో పర్యటించినప్పుడు బాలాజీని కలిసి మీ సొంత ఊరిలో అక్కడున్న రా మెటీరియల్‌తో ఏదైనా పరిశ్రమ స్థాపించాలని కోరడంతో విజయ్ ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించినట్టు సమాచారం. పది రోజుల క్రితం అమెరికా నుంచి విజయ్ నూజివీడు రావడం సీఎం పేషీలో కలవడంతో దీనికి సంబంధించిన పనులు ఊపందుకున్నాయి. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉన్న ఏ అవకాశాన్ని లోకేశ్ వదలటం లేదంటూ నూజివీడు నియోజకవర్గం యువత థాంక్యూ లోకేశ్ అంటూ కృతజ్ఞతలు చెబుతోంది.



సీహెచ్.పోతేపల్లిలో పామాయిల్ డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టు..

ఏలూరు: జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం సీహెచ్. పోతేపల్లిలో 30 ఎకరాల స్థలంలో గోద్రె జ్ ఆగ్రోవెట్ పామాయిల్ డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టుకు సీఎం వర్చువల్ విధానంలో శంకు స్థాపన చేస్తారు. రూ. 208 కోట్లతో ఈ ప్రాజెక్టు రూప కల్పన చేయగా 300 మందిపైగా ఉపాధి కల్పించనున్నారు.

పట్టాయగూడెంలో ఎంఎస్‌ఎంఈ పార్కు...

చింతలపూడిలోని పట్టాయగూడెంలో 65 ఎకరాల్లో స్థాపించనున్న ఎంఎస్‌ఎంఈ పార్కులో భాగంగా 20 ఎకరాల విస్తీర్ణంలో 14.5 కోట్లతో మౌలిక వసతుల కల్పించారు. దీన్ని సీఎం వర్చువల్ ప్రారంభించనున్నారు.


వర్చువల్‌లో నేడు సీఎం ప్రారంభించనున్న ఫుడ్‌పార్క్ (ఇన్‌సెట్) మర్సపూడిలో మెగా ఫుడ్ పార్క్ వ్యవస్థాపకులు గోగినేని విజయ్ బాలాజీ

ఫుడ్ పార్క్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

నూజివీడు టౌన్: నూజివీడు మండలం మర్సపూడిలో ఏర్పాటు చేయనున్న రమణ్‌సింగ్ మెగా ఫుడ్ పార్క్‌ను నూజివీడు మండల స్థాయి అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. ప్రైవేటు సెక్టార్లో ఏర్పాటు కానున్న ఈ ఫుడ్‌పార్క్ శంకుస్థాపన ఏర్పాట్లను నూజివీడు తహసీల్దార్ బద్రు, ఎంపీడీవో చిన్న రాఘవేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మద్యం ధ్వంసం

కైకలూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం రవాణా చేసినా, విక్రయించినా నేరమని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. ఆవులయ్య అన్నారు. సోమవారం కైకలూరు టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో అక్రమంగా తరలిస్తున్న 2,945 మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. 2023లో గోవా నుంచి ప్రకాశం జిల్లాకు ట్రైన్లో పలువురు మహిళలు బ్యాగుల్లో ఈ మద్యం బాటిళ్లను అక్రమంగా తీసుకువెళుతున్నారు. మార్గమధ్యంలో కైకలూరు రైల్వేస్టేషన్లో వీటిని దింపి ఆటోలో ద్వారా వేరే ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నించారు. అప్పటి కైకలూరు టౌన్ పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి మహిళలను అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 213 ఫుల్ బాటిల్స్, 2732 క్వార్టర్ బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని అధికారుల ఆదేశాలతో ధ్వంసం చేశారు. ఫుల్‌బాటిళ్ల మద్యాన్ని గొయ్యి తీసి గోతిలో పారబోశారు. క్వార్టర్ బాటిళ్లను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ షేక్ రమేష్, టౌన్ ఎస్సై ఆర్. శ్రీను, వీఆర్వో కృష్ణయ్య, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్ స్టేషన్‌లో పరిశుభ్రత పాటిస్తాం

ఏలూరు ఆర్టీసీ డిపో ఏఎం రజని

ముదినేపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ముదినేపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పరిశుభ్రతను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రజని తెలిపారు. జిల్లా ప్రజారవాణాధికారి షబ్నం ఆదేశాల మేరకు సోమవారం ఆమె బస్ స్టేషన్‌ను ఆర్టీసి పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. బస్ స్టేషన్ ఆవరణను, టాయిలెట్స్ వద్ద పరిశుభ్రతను పాటించేలా కృషి చేస్తామని రజని తెలిపారు. ఏలూరు డిపో నుంచి పారిశుధ్య కార్మికులను తీసుకొచ్చి పరిశుభ్రత పనులను నిర్వహించారు.

నేడు క్లస్టర్ ఉపాధ్యాయుల నియామకం

(5వ పేజీ తరువాయి)

మంది స్కూల్ అసిస్టెంట్ కేడర్ టీచర్లను క్లస్టర్ టీచర్లుగా నగరంలోని 3 క్లస్టర్ హైస్కూళ్లలో నియమించారు. ఎవరైనా ఉపాధ్యాయుడు సెలవుపెట్టిన రోజుల్లో బోధనకు ఆటంకం కలుగకుండా ప్రత్యామ్నాయంగా క్లస్టర్ టీచర్లను అక్కడికి తాత్కాలికంగా పంపించి వారి సేవలను వినియోగించుకునేందుకే క్లస్టర్ ఉపాధ్యాయులను ప్రత్యేకించారు. తాజాగా జీరో సబ్జెక్టు టీచర్ల సమస్య తలెత్తడంతో క్లస్టర్ టీచర్లనుంచి 8 మంది స్కూల్ అసిస్టెంట్లను, ఇద్దరు ఎస్జీటీలను తాత్కాలిక ప్రాతిపదికన ఏలూరు రూరల్, పెదపాడు మండలాల్లోని సంబంధిత హైస్కూళ్లలో నియమించడానికి ఉత్తర్వులు జారీచేయాలని నిర్ణయించారు. మున్సిపల్ టీచర్ల సర్వీసులను పాఠశాల విద్యాశాఖలోకి విలీనంచేసినందున శాఖాపరంగా క్లస్టర్ టీచర్ల నియామకాలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాబోవని అధికార వర్గాలు వెల్లడించాయి.

దివ్యాంగులకు బాసటగా..

(5వ పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో దివ్యాంగుల నుంచి భారీగా డిమాండ్ ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒక్కసారి మాత్రమే అందజేశారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆ పార్టీ నేతలు సిఫార్సు చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తూ కొద్దిమందికే అందించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదిగో ఇచ్చేస్తున్నామంటూ మరోసారి జిమ్మిక్కులు చేశారు. కానీ త్రిచక్ర వాహనాలు ఇవ్వలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరం నుంచే దివ్యాంగుల సంక్షేమంపై దృష్టి సారించింది. త్రిచక్ర వాహనాలు అందించడంతోపాటు ఏటా ఇదేస్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

- అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశం
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 55 అర్జీల స్వీకారం


అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ వినూత్న

నూజివీడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వివిధ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 55 అర్జీలు దాఖలైనట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్వీకరించిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపడం జరిగిందని వాటిని వారు తక్షణ పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

అటవీ అమరవీరుల సేవలు మరువలేనివి


కైకలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు

కైకలూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అటవీ సంపదను కాపాడేందుకు స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ త్యాగం ఎనలేనిదని కైకలూరు అటవీ రేంజర్ రామలింగాచార్యులు అన్నారు. సోమవారం కైకలూరు అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ రాష్ట్ర అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో మృతి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఏటా నవంబరు 10వ తేదీన రాష్ట్ర అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు అనేకమంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని వారందరి త్యాగాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా కైకలూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. డీఆర్వో రంజిత్‌కుమార్, ఫారెస్ట్ గార్డ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు


ప్రత్యేక అలంకరణలో బలివే రామలింగేశ్వరుడు

కైకలూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. 3వ సోమవారం ఉదయం నుంచి శివాలయాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు చేశారు. ఉదయాన్నే మహిళలు స్నానాలు ఆచరించి దీపాలను వెలిగించారు. కైకలూరు శ్రీశ్యామలాంబ ఆలయంలోని పార్వతీ సమేత శ్రీరామలింగేశ్వర, శ్రీరామేశ్వర, కనకలింగేశ్వర స్వామివార్లకు విశేష అభిషేకాలను నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి ఉపవాసాలు ఉండి సాయంత్రం దీపాలను వెలిగించి దీక్ష విరమణ చేశారు. ఆలయ ఈవో వీఎన్‌కె శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే ఆటపాక సర్వమంగళ పార్వతీ సమేతరామలింగేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

కలిదిండి: పెదలంక నాగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కలిదిండిలో పాతాళ భోగేశ్వరస్వామి, రాజలింగేశ్వరస్వామి ఆలయాల్లో సామూహిక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కోరుకొల్లు సోమేశ్వరస్వామి ఆలయంలో శివమాలధారులు భజన నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి.

ముసునూరు: కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా బలివే రామలింగేశ్వర స్వామికి భక్తులు పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి తమ్మిలేరులో పుణ్యస్నానాలు ఆచరించి, బాహ్య శివలింగం వద్ద కార్తీక దీపారాధనలు చేశారు. ఆలయ అర్చకులు తోలేటి అరుణ భాస్కరరావు స్వామివారికి విశేష అభిషేకాలు చేసి, ప్రత్యేక అలంకరణ చేయగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు, ఈవో పామర్తి సీతారామయ్య, కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామాల్లోని శివాలయాలు, నాగేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి, పూజలు నిర్వహించారు.

ఆగిరిపల్లి: శోభనగిరిపై శ్రీదుర్గా పార్వతీ సమేత మల్లికార్జునస్వామి వార్లకు కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. సుదూర ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులు కొండ ఎగువ ప్రాం తానికి చేరుకొని స్వామిని దర్శించుకున్నారు. మహిళ లు భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు. అనంతరం దిగువన శ్రీశోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, దేవులపల్లి శ్రీనివాసమూర్తి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

నూజివీడు టౌన్: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూజివీడు కోట శివాలయం, దుర్గా మల్లేశ్వర ఆలయాల్లో భక్తులు దీపార్చనలు నిర్వహించగా దుర్గామల్లేశ్వర ఆలయంలో స్వామివారికి బిల్వపత్రార్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు కుమార్, ఈవో అలివేణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: అల్లూరులోని పార్వతీ సమేత సోమేశ్వరస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో పోటెత్తింది. ఇఓ సింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకుడు ఐలూరి సుబ్బరాయ శర్మ స్వామికి పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ముదినేపల్లి పెదరామాలయం, సింగరాయపాలెం అమృతేశ్వర స్వామి, గురజ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీక దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు.

మండవల్లి: మండలంలో పలుచోట్ల కేదారేశ్వర స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ఉపవాసాలతో ఉండి సాయంత్రం భక్తిశ్రద్ధలతో వ్రతాలను చేశారు.


కైకలూరు శ్రీశ్యామలాంబ అమ్మవారి ఆలయంలో కార్తీక దీపారాధన

అంతటా హై అలర్ట్..

ముదినేపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి పేలుళ్లు సంభవించాయి. దీంతో దేశం మొత్తం అప్రమత్త చర్యలను చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా అంతటా, ఏలూరులోను తనిఖీలు జరిగాయి. ముదినేపల్లిలో ఎస్‌ఐ వీరభద్రరావు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. పలు సెంటర్లలో ప్రయాణికుల బ్యాగులతో పాటు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు.

సీపీ బ్రౌన్‌కు ఘన నివాళి

కలిదిండి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీపీ బ్రౌన్ జయంతిని పురస్కరించుకుని కలిదిండి శాఖా గ్రంథాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు, విద్యార్థులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగానికి విశేష సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన రూపొందించిన తెలుగు - ఇంగ్లీష్ నిఘంటువు ఇప్పటికీ ప్రామాణికంగా ఉపయోగిస్తున్నారన్నారు. వేమన పద్యాలను ఆంగ్లంలో తర్జుమా చేశారన్నారు.



వైభవంగా గుర్రాలమ్మ కల్యాణం

ముసునూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొర్లకుంటలో గల శ్రీ గుర్రాలయ్య, గుర్రాలమ్మ వార్ల కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. తొమ్మిది మంది దంపతులతో వేద పండితుడు వేదాంతం లక్ష్మీ నరసింహాచార్యులు కల్యాణాన్ని జరిపించారు. నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, సర్పంచ్ సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ భారీ అన్నసమారాధన జరిపింది. అనంతరం మేళతాళాలతోపాటు అమ్మవారిని కోలాహలంగా ఊరేగించారు.

మృతుడి కుటుంబానికి చేయూత

చాట్రాయి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): చాట్రాయి పీఏసీఎస్ సభ్యుడు, రైతు పేరవరపు రంగయ్య ఇటీవల మృతి చెందగా, ఛైర్మన్ తుమ్మల రామ్మోహనరావు సోమవారం మృతుడి కుమారుడికి రూ. 10 వేలు అందజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్లు కాలసాని సత్యనారాయణ, దివ్వెల జయరాజు, నాయకులు తుమ్మల జగన్, కరుణాకర్, అంబటి చంద్ర, సంజపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దీక్షాధారులకు అన్నసమారాధన

చాట్రాయి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో సి. గుడిపాడు శివాలయంలో సోమవారం టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తలాడ శ్రీనివాసరావు దంపతులు అయ్యప్ప దీక్షాధారులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప మాలదారులు భిక్షను స్వీకరించారు.

11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

చాట్రాయి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంచామని ఏవో శివశంకర్ చెప్పారు. సోమవారం ఏవో చాట్రాయి, బూరుగుగూడెం, ఆరుగొలనుపేట కేంద్రాలను సందర్శించి ధాన్యం తేమ నాణ్యత పరిశీలించి రైతులతో మాట్లాడారు.

వాగులో జారిపడి వ్యక్తి మృతి

ఆగిరిపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండంలోని తోటపల్లి గ్రామ సమీపంలో గల కుంపిని వాగులోకి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఆగిరిపల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎస్‌ఐ శుభశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన ఆగిరిపల్లి గ్రామానికి చెందిన వర్దకవి రాజేష్ రాజు (60) పూజకు వాడిన పువ్వులను నీళ్లల్లో వదిలేందుకు ఆదివారం సాయంత్రం గ్రామానికి సమీపంలోని కుంపినీ వాగు వద్దకు వెళ్లి పూలను వాగులో వేసేందుకు దిగగా ప్రమాదవశాత్తు వాగులో జారిపడి కొట్టుకుపోయాడు. రహదారిపై వెళ్ళే వారు గమనించి, పట్టుకునే యత్నం చేసినప్పటికీ జాడ దొరకలేదు. సోమవారం మధ్యాహ్నం జాలర్లకు రాజు మృతదేహం లభ్యమయ్యింది. పంచనామా అనంతరం నూజివీడు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతుడు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.